కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 12, జనవరి 2026 16 పేజీలు





2వ పేజీలో...

# విమర్శలతో సంక్షేమాన్ని ఆపలేరు

**సుందిళ్ల లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని అతి పెద్ద పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుందుకు కృషి**

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



# రామగుండం అభివృద్ధికి.. భారీ ఊతం

**పేదల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం**

**633 డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ - 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్**

**800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు క్యాబినెట్ ఆమోదం**

**96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం**

**5 లక్షల ఉద్యోగులకు కోటి బీమా**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
పేదల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రామగుండం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు హర్క

2 లో..




# కో ఆప్షన్ పదవులపై.. ఆశలు!

2 లో..

**ఒక్కో పంచాయతీకి ముగ్గురు నియామకం**

**వార్డు సభ్యులతో సమానంగా హోదా**

**నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు**

**ప్రభాతవార్త కోనారావుపేట**
గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి నూతన పాలక వర్గాలు కొలువుదీరగా, కొందరు స్థానిక నాయకులు పంచాయతీల్లో ఉండే కోఆప్షన్ పదవులపై కన్నేశారు. ప్రతి గ్రామ పంచా యతీలో ముగ్గురు చొప్పున కోఆప్షన్ సభ్యు లుగా నియమించుకునే అవకాశం పంచా యతీరాజ్ చట్టం కల్పించింది. దీంతో ప్రభుత్వం కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు త్వర లోనే షెడ్యూల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ వచ్చేలోపే కొత్త పాలకవర్గం




2 లో..

## రానున్న రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ సత్తా చాటేనా?

**పార్టీలో అంతర్గత గొడవలకు అసలు కారణం ?**

**కేటీఆర్ దిశా నిర్దేశం ఫలిస్తుందా?**

గోదావరిఖని ,ప్రభాతవార్త:
రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాజకీయంగా కీలక మలుపులో నిలిచింది. గత ఎన్నికల్లో బలమైన ప్రభావం చూపిన పార్టీ ఈసారి అదే ఊపు కొనసాగించగలదా? లేక అంతర్గత విభేదాలే పార్టీ అవకాశాలకు

# స్వతంత్ర ఉద్యమ నాయకుడువడ్డే ఓబన్న



మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:స్వాతంత్ర ఉద్యమంలో పాలుపంచుకొని ఉద్యమం చేసిన నాయకులు ఒడ్డే ఓబన్న అనీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవింద్ పల్లె సమీపంలో వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...స్వాతంత్ర ఉద్యమ నాయకుడు వడ్డే ఓబన్న అన్నారు వడ్డే ఓబన్న అందరికీ స్ఫూర్తి దాత స్వాతంత్రం ఉద్యమం అనేది కేవలం ఒక కులానికి మతానికి సంబంధించింది కాదు అన్నారు నిరుపేద వర్గాలు శ్రమపై జీవించేటువంటి వారు స్వాతంత్ర ఫలాలు అనుభవించాలి ప్రజాస్వామ్యత పాలన కావాలని ఉద్యమించడం గర్వకారణం అన్నారు ఆనాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఈస్ట్ ఇండియా కంపెనీపై తిరుగుబాటు చేసి ఉద్యమించినప్పుడు సైన్యాధిపతిగా వారికి సైన్య అధ్యక్షుడిగా నిరుపేద వర్గాల అందర్నీ కూడగట్టుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదం పై ఉద్యమించినటువంటి నాయకుడు వడ్డే ఓబన్న అన్నారు వడ్డెర కులస్తులు శ్రమ జీవులు భార్య భర్తలు ఇద్దరు కూడా రోజు వారీ కూలీ కష్టం చేసి జీవనం గడుపుతారు అన్నారు...వడ్డెర కుల సభ్యుల సమస్యల పరిష్కారానికి తోడ్పడుతానని అన్నారుభవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి అంటే వడ్డెర కులస్థులే అని అన్నారువడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిసిసి అధ్యక్షులు పొలాస నందయ్య, చలగల్ సర్పంచ్ రాజేందర్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు మొగిలి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు జాతీయ,రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర వ్యాప్త ఓసిల సింహగర్జన సభ ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సింహగర్జన సభకు రాష్ట్రం నలుమూలల నుండి రెడ్డి వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి వర్గీయులు వేలాది గా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఓసి సామాజిక,సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, ఐకాస నాయకులు గంగు ఉపేంద్ర శర్మ, దుబ్బా శ్రీనివాస్, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, రాయపాటి శ్రీనివాస్, బ్బుట్ట గారి మాధవ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ అసత్య ప్రచారాలకు తెరలేపారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి కుట్రలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో జరుగుతున్న కుట్రల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని కాలపరిమితిని విధించాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించగా మిగిలిన బ్యాక్ లాగ్ పోస్టులను సైతం ఆ వర్గాల వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలన్నారు. టెట్ అర్హత పరీక్ష మార్కులను ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 90 నుంచి 70కి తగ్గించాలని,ఓసి వర్గాలవారికి జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇట్టి దిమాండ్లను అధ్యక్షత వహించిన గోపు జయపాల్ రెడ్డి సభలో చదివి వినిపించగా హర్షధ్వానాల మధ్య సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# నేరాలు-దారుణాలు

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్... మహిళ మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కోమండ్లపల్లి సమీపంలో కంకర లోడ్ తో వెళ్తున్న ట్రాక్టరు మహిళా కూలీలు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడగా ప్రమాదంలో గీకురు శారద అనే వడుకాపూర్ కు చెందిన మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆమెను సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. వరి నాట్లు వేసే క్రమంలో జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామం నుండి 14 మందిని ఆటోలో డ్రైవర్ రాజయ్య తీసుకెళ్తుండగా ప్రమాదం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తోటి మహిళా కూలి మృతి చెందడంతో మిగతా మహిళా కూలీల రోదనలు ఆసుపత్రిలో పలువురిని కంటతడి పెట్టించాయి.

## మెట్‌పల్లి చైనా మాంజా కేసులో పురోగతి

నిర్మల్‌లో ప్రధాన సరఫరాదారు అరెస్ట్

మెట్‌పల్లిటౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో నాలుగేళ్ల బాలుడు శ్రీహన్ మెడకు చైనా మాంజా చుట్టుకొని తీవ్రంగా గాయపడిన ఘటనలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటికే స్థానిక విక్రేత షేక్ సిద్ధిక్ హుస్సేన్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతనిచ్చిన సమాచారం మేరకు ఈ ప్రమాదానికి కారకమైన నిషేధిత మాంజాను సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన వివరాల మేరకు...స్థానిక విక్రేత సిద్ధిక్ హుస్సేన్ విచారణలో భాగంగా, తాను గత కొంతకాలంగా నిర్మల్ పట్టణానికి చెందిన ఎం.డి. ఫిరోజ్ ఖాన్ అనే వ్యక్తి వద్ద నుండి ఈ నిషేధిత చైనా మాంజాను కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించాడు. ఈ సమాచారం ఆధారంగా మెట్‌పల్లి ఎస్సై పి. కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్మల్ పట్టణంలో తనిఖీలు నిర్వహించి ప్రధాన నిందితుడు ఫిరోజ్ ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నిల్వ ఉంచిన భారీ మొత్తంలో నిషేధిత చైనా మాంజా రీళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లాభాపేక్షతో నిబంధనలకు విరుద్ధంగా ప్రాణాంతకమైన మాంజాలను విక్రయిస్తున్నందుకు అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మద్యం వ్యసనం ప్రాణం తీసింది

గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామానికి చెందిన జీకురి నరసయ్య 69 గత కొద్ది కాలంగా ఇంట్లో ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసై,తన ఇంట్లో శనివారం రాత్రి సమయంలో గడ్డి మందు తాగడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 8 గంటలకు ఆసుపత్రిలో మరణించడంతో మృతుడి కోడలు జికూరి శ్యామల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

# కోనరావుపేటలో మాల ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సత్కారం

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన మాల కుల సర్పంచ్, ఉప సర్పంచ్ లు, వార్డు, సభ్యులకు మాల కుల బాంధవులు ఘనంగా ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోనరావుపేట మండలంలో వివిధ గ్రామాల నుంచి ఒక మాల సర్పంచ్ 4గురు ఉప సర్పంచ్ లు, 26 మంది వార్డు సభ్యులుగా గెలుపొందడం హర్షనీయమన్నారు. ఇదే దిశగా ముందుకు సాగుతూ రాబోయే ఎంపిటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్లో అత్యధిక సీట్లు గెలుపొంది రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు తుంగ శివరాజ్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాలుక సత్యం, ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు బుర్కా గోపాల్,జిల్లా సభ్యులు జక్కుల యాదగిరి, అంగూరి సుధాకర్, ఎర్ర ఆగేష్, మండల కమిటీ సభ్యులు ఎడ్ల సుధాకర్, మాదాసు భూమయ్య, కులెరు చంద్రయ్య, కులేరు బాబు, గ్రామ అధ్యక్షులు యాస శ్రీనివాస్, మండలంలోని మాలకుల సంఘ సభ్యులు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్..రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వివిధ దొంగతనాలకు పాల్పడిన దొంగల ముఠాను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్, మేడ్చల్ జిల్లాల్లో దొంగతనాలు పాల్పడి జల్సా లకు అలవాటు పడిన సంగేమ్ జంపయ్య, పూజారి శంకర్, కండెల్లి జయప్రకాష్, గోలు శంకర్ అను నలుగురు పలు దొంగతనాలకు పాల్పడి నట్లు వివరించారు. మండల పరిధిలోని కోళ్ల మద్ది గ్రామంలో మోటార్ దొంగతనం, మల్లారెడ్డిపేట గ్రామంలో గొర్రెల దొంగతనం, జగదాంబ తండాలో గ్రామపంచాయతీ కి చెందిన మోటర్ దొంగతనం, ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో వైరు దొంగతనం చేసి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసి తిరుగుతున్నారని తెలిపారు. మండల పరిధిలోని సముద్రలింగాపూర్ గ్రామంలో దొంగతనం చేసే క్రమంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా నలుగురు వ్యక్తులు పట్టుబడినట్లు వెల్లడించారు. వారిపై మండలంలో జరిగిన వివిధ దొంగతనాల కేసులపై అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

# వారాంతపు సంత ప్రారంభం

మంథని ప్రభాతవార్త ;

మంథని మండలం నాగారం గ్రామంలో బూడిద లింగయ్య గారి స్మారకార్థంగా ఏర్పాటు చేసిన ఆదివారం అంగడి (వారాంతపు సంత) ను నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ,మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా 3 గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పోతారం, మల్లేపల్లి కన్నాల ,నాగారం, గుంజపడుగు గ్రామాలకు అణువుగా నాగారం గ్రామంలో ఆదివారం అంగడి వారసంత ఏర్పాటు చేయడం ప్రజలందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఇట్టి ప్రతి ఆదివారం రోజున జరిగే అంగడిని మంథని



మండల పరిధి గ్రామాలైన ప్రజలు నాగారం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, మంథని గౌరక్క, బూడిద శంకర్ ,బూడిద గట్టయ్య, బూడిద శ్రీకాంత్ ,వార్డు లు బూడిద తిరుపతి, తోకల శైలజ ,ఆర్ఎంపీ మచ్చ శంకరయ్య కారోబార్ ఊరకొండ సురేష్ ,గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం రాజయ్య హమాలీ సంఘం నాయకులు మంథని రాజయ్య ఉడుత పర్వతాలు యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజా నాయకులకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**కథలాపూర్ ప్రభాతవార్త**

కథలాపూర్ మండల పరిధిలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. పలు అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7 కోట్ల 80 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ఇందులో భాగంగా భూషణారావుపేట మెయిన్ రోడ్డు కచూరాల బాట నుంచి చింతకుంట రాజారాం తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఇందుకుగాను భూషణరావుపేట కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలభిషేక చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, రాజారాం తండా సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్, ఏఎంసి డైరెక్టర్ వాకిటి



రాజారెడ్డి, మాట్లాడుతూ, ఈ నిధులతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభమవుతుందని. ఎన్నో ప్రభుత్వాలు మారాయి అయినా గిరిజన తండాల అభివృద్ధి గురించి ఆలోచన చేసిన వారే లేరు. కానీ ప్రజా ప్రభుత్వంలో ఎన్నో తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తూ వాటిని పల్లెలు పట్టణాలతో అనుసంధానం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం వలన గిరిజన తండాల అభివృద్ధికి బాటలు వేయడమే అని. ఆ మార్గంలో ఉన్న రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని. ఈ సందర్భంగా తెలియజేశారు. కథలాపూర్ మండలానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు గాను మండల స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక గ్రామల ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, భూషణరావుపేట మాజీ సర్పంచ్ గడ్డం స్వామి రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ బైరమలేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ వాకిటి రాజిరెడ్డి. రమేష్ నాయక్, మామిడిపల్లి శేఖర్ రెడ్డి, మామిడిపల్లి లింగారెడ్డి, బైరదేవ్ యాదవ్, లింగారావు, తిరుపతి రెడ్డి, కథలాపూర్ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఎలేటి మారుతి రెడ్డి, గోపిడి మధు, చిన్న రెడ్డి, బైరా రవి, మహేష్, ఇస్తారు, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక తండ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**మేడిపల్లి / భీమారం ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ వేదికగా ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా, ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలకు మేడిపల్లి, భీమారం రెండు మండలాలకు చెందిన ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి ఆడపడుచుకు ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కన్సోలేషన్ బహుమతులు అందజేయగా, ప్రత్యేక బహుమతులుగా మొదటి బహుమతి మేడిపల్లికి చెందిన ఆషాడపు స్రవంతి, రెండవ బహుమతి భీమారంకి చెందిన గుండేటి రవళి, మూడవ బహుమతి మేడిపల్లికి చెందిన జుంబర్తి ప్రసన్న విజేతలుగా నిలిచారు. విజేతలకు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు, భీమారం మండలం ఎంపీడీఓ నీరజ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ, "సూర్యుడు మకర రాశిలోకి





ప్రవేశించడంతో మకర సంక్రాంతి పండుగను కొత్త వెలుగులు, ఆశలతో జరుపుకుంటామని, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు పండుగల ఆనందాన్ని మరింత పెంచుతాయన్నారు. ఎంపీడీఓ నీరజ మాట్లాడుతూ "సంక్రాంతి పండుగ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని, రంగురంగుల ముగ్గులు వేయడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందన్నారు. సంక్రాంతి వంటి పండుగలు మన సాంప్రదాయాలను కాపాడుకోవడానికి దోహదపడతాయని, ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని ప్రశంసించారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రెస్ క్లబ్ సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏదులాపురం దయాకర్, గౌరవ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ప్రెస్ క్లబ్ సభ్యులు, మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు, భీమారం మండల ఎంపీడీవో నీరజ, రెండు మండలాల పార్టీల మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుగ్గిళ్ళ రమేష్, సర్పంచులు సట్టా భూమేష్, పెటైరి రోజా నాగరాజు, యాగండ్ల మంజుల శ్రీనివాస్ గౌడ్, వేముల లింబాద్రి, ఉప సర్పంచ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ కుడారై ఉత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో కుడారై ఉత్సవం



ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బీర్నంది నరసింహచారి ఆధ్వర్యంలో ఇత్తడి గంగాళములో ప్రసాదం చేసి స్వామి వారు ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేపట్టి, నైవేద్యంగా ప్రసాదం సమర్పించారు. సల్వాజీ రామ్ స్వప్న, అంకం సుధాకర్‌మధులిక, తిరునగిరి వెంకట సిద్ధార్థ ప్రియాంక దంపతులు కైంకర్య దాతలుగా వ్యవహరించారు. ఈ వేడుకల్లో ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, నాయకులు తిరుమల గంగాధర్, నాగభూషణం, జక్కుల ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో....ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేడు కోరుట్లలో అతి ప్రాచీన దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కూడారై ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. కూడారై ఉత్సవ ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ ఆలయ అర్చకులు శ్రీ సేనాపతి



ప్రవీణ్ కుమార్ గారు కూడారై విశిష్టతను ఆ తల్లి గోదాదేవి భగవంతునితో కూడుకున్నదై సకల భోగాలు అందరికీ చేకూర్చాలని కోరుకుంటూ ఆ శ్రీకృష్ణ పరమాత్ముని వేడుకోవడం జరిగింది ఇలాంటి ఉత్సవంలో భాగంగా స్వామివారికి విశేషంగా 108 గంగాలములతో ప్రసాదాలను నైవేద్యంగా పెట్టి భక్తులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి భక్త బృందం పాల్గొనడం జరిగింది. సోమవారం రోజున ఉదయం 1135 నిమిషాలకు శ్రీ గోదా రంగనాథ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, భగవత్ భక్తులందరూ పాల్గొనాలని కోరుతున్నామన్నారు.




## ఘనంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

**"థలాపూర్ ప్రభాతవార్త**



కథలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో వేద మంత్రోచ్చారణాలతో, భక్తుల కోలహాల మధ్య స్థానిక పురోహితులు వెంకటేష్, లచ్చయ్య లు గోదా రంగనాయకుల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణం గోదాదేవి భక్తికి రంగనాథుడితో ఆమెకున్న ఏకత్వానికి ప్రతీక అని తెలిపారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన అభివృద్ధి సమితి సభ్యులు భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రావు, కోశాధికారి కల్లెడ ప్రసాద్, శేఖర్, అంజయ్య, అశోక్, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఎంఐఎం కోరుట్ల తన సత్తా చాటుతుంది



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎం.ఐ.ఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల ప్రజాసేవ కార్యక్రమాలు చేయాలని జిల్లా అధ్యక్షులు ఖాజా లియాఖత్ అలీ మొహ్సిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఎం.ఐ.ఎం పార్టీ కోరుట్ల తన సత్తా చాటుతుందని అలాగే ఎన్నికల్లో పార్టీకి చెందిన అభ్యర్థులు అధిక సంఖ్యలో గెల్పొందేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుపుతూ కొద్ది రోజుల్లోనే రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎం.ఐ.ఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పార్టీ అభ్యర్థులను గెల్పొందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఐఎం పార్టీ నాయకులు ఎం ఏ రఫీ పట్టణ అధ్యక్షులు కోరుట్ల, కార్యదర్శి అబ్దుల్ వాజిద్, అబ్దుల్ రహీం, మహమ్మద్ కలీం, కె సురేష్, మహమ్మద్ నిజాముద్దీన్ సహాయ కార్యదర్శులు, అబ్దుల్ హఫీజ్ యూత్ ఐకాన్, మహమ్మద్ సల్మాన్, మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ అబ్దుల్ రషీద్, మహమ్మద్ సమీర్, తలహ ఆసిమ్, పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 65.07 కోట్ల నిధులు

**కోరుట్ల/మెట్ పల్లి, ప్రభాతవార్త :**

కోరుట్ల నియోజకవర్గంలో పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.65.07 కోట్ల నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవ్నర్గలోని వెంకటాపూర్ నుండి మాదాపూర్ వెళ్లే 5.30 కిలోమీటర్ల రోడ్డు కోసం రూ.4 కోట్ల 65 లక్షలు, వర్షకొండ నుండి ములారాంపూర్ వెళ్లే 4.86 కిలో మీటర్ల రోడ్డు కోసం రూ. 4 కోట్ల 27 లక్షలు, మోహన్ రావు పేట నుండి మాదాపూర్ వెళ్లే 8.10 కిలోమీటర్ల రూ. 7 కోట్ల 11 లక్షలు, కోరుట్ల నుండి మల్లాపూర్ వెళ్లే 15.80 కిలోమీటర్ల రోడ్డు కోసం రూ. 18 కోట్ల 30 లక్షలు, కోరుట్ల నుండి రాయికల్ వెళ్లే 14.10 కిలోమీటర్ల రోడ్డు కోసం రూ. 16 కోట్ల 33 లక్షలు, కోరుట్ల నుండి వేములవాడ వెళ్లే 4.5 కిలోమీటర్ల రోడ్డు కోసం రూ. 14 కోట్ల 41 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధుల మంజూరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె (ఐజెయూ) కార్యవర్గానికి సన్మానం

### -సన్మానించిన ఎంఐఎం పార్టీ జిల్లా బాధ్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఆదివారం ఎంఐఎం పార్టీ జిల్లా బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులందరికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాజా లియాఖత్ అలీ మోసిన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి కండువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఐఎం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా నియామకమైన ఖాజా లియాఖత్ అలీ మోసిన్ ను జగిత్యాల ప్రెస్ క్లబ్ పక్షాన అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం,



శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్, వాసం రఘు కుమార్, కట్కూరి సంతోష్, ఎండి సాబీర్ అలీ లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలి

పటిష్ఠమైన బూత్ లే బిజెపి గెలుపుకు పునాదులు

పార్టీనీఅధికారంలోకి తెచ్చేది బూత్ కమిటీ సభ్యులే

### -బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న బీజేపీ బూత్ కమిటీలే రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బూత్ నిర్మాణ అభియాన్ జిల్లాస్థాయిలో జరిగిన కార్యశాలలో వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఛత్తీస్గఢ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో కూడా బూత్ నిర్మాణ కమిటీలు సంఘటితంగా ఉండడం వల్లనే విజయం సాధించడం జరిగిందని తెలంగాణాలో రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బూత్ కమిటీలు పటిష్టంగా ఉన్నప్పుడే విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో అస్సాం రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఒక్క వార్డు సభ్యులు కూడా లేరని కాని హేమంత్ బిశ్వా నేతృత్వంలో బూత్ కమిటీలు పటిష్టంగా ఏర్పాటు చేయడం వల్లనే బిజెపి అధికారంలోకి రాగలిగిందని అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే అధికారంలోకి రాబోతుందని చెప్పడానికి రాష్ట్రంలోని ముప్పై ఆరు వేల బూత్ లకు గాను పన్నెండు వేల బూత్ లు గెలిచామని ఆరు వేల బూత్ లలో రెండవ స్థానం సాధించి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నం బిజెపి అని ప్రజలు నిరూపించారని అన్నారు. గత ఇరవై సంవత్సరాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవకాశవాద రాజకీయాల కోసం పొత్తు పెట్టుకొని ఇప్పుడు నువ్వు కొట్టినట్టు చేయి నేను ఏడ్చినట్టు చేస్తా అన్నట్టు రాజకీయాలు నెరుపుతున్నారని విమర్శించారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ బూత్ నిర్మాణ అభియాన్ కమిటీ జిల్లా కో కన్వీనర్లు సాంబారి కళావతి, కార్యదర్శులు తుకారాం గౌడ్, బెజ్జారపు లవణ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొక్కు గంగాధర్, ఆముద రాజు, అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మహిళా నాయకురాల్లు భానుప్రియ, గడ్డల లక్ష్మి ౹ ౹ ౹, మేకల లక్ష్మి ౹ ౹ ౹ తదితరులు పాల్గొన్నారు..

## సర్పంచ్ ఆధ్వర్యంలో సిసి కెమెరాల పునరుద్ధరణ పనులు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సిసి కెమెరాల పునరుద్ధరణ పనులను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పటేల్ ఆదివారం ప్రారంభించారు. గత 4 సంవత్సరాలుగా ఈ సిసి కెమరాలను పట్టించుకోకపోవడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చొరవ తీసుకొని సిసి కెమెరాల పనులను ప్రారంభించారు. అలాగే కృష్ణ నగర్‌లోని రాణి రుద్రమదేవి స్టేడియం గోడ పక్కన గల డ్రైనేజీ పనులను పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు నిల్వ ఉండడం వల్ల, పందుల సంచరిస్తూ తీవ్ర దుర్గంధంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆర్జీ 3 జీఎం సుంకర మధుసూదన్ దృష్టికి తీసుకోవడంతో ప్రత్యేక చొరవ తీసుకొని, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. సీసీ కెమెరాల పునర్ధీకరణ, డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ, బండ సంపత్, బూస కనకయ్య, బూస అజయ్, బూడిద సంపత్, కొలిపాక చంద్రయ్య పాల్గొన్నారు.

## బతికుండగానే సమాధి నిర్మించుకున్న ఇంద్రయ్య మృతి పట్ల సంతాపం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ౹ ౹ ౹ మ్రపూర్ గ్రామంలో బతికుండగానే సమాధి నిర్మించుకున్న నక్క ఇంద్రయ్య అనే సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల రూరల్ అధ్యక్షుడు శనివారం రాత్రి మృతి చెందగా ఆదివారం ఆయన 5 గుంటలలో కట్టుకున్న సమాధిలోనే ఆయన భౌతిక కాయాన్ని భూస్థాపితం చేశారు. జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో నక్క ఇంద్రయ్య (80)మృతి పట్ల సంతాప సమావేశం నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇంద్రయ్య గత 45 ఏళ్ల కిందట దుబాయ్ కు కూలీగా వెళ్లి అక్కడే కాంట్రాక్టర్ గా ఎదిగి లక్ష్మీ ౹ ౹ ౹ మ్రపూర్ లో ఒక చర్చి కట్టించి ప్రముఖ సినీ నటి జయసుధ తో ప్రారంభించారని, గ్రామ సింహ ద్వారం తో పాటు గ్రామంలో స్కూలు అంబెడ్కర్ విగ్రహం ఏర్పాటు, పలు సామాజిక సేవలు చేసి ప్రజాదరణ పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, సంజీవ రావు, ఎమ్. డి. యాకూబ్, సత్యన్నారాయణ, పబ్బా శివానందం, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం రామన్నపేట గ్రామ శివారులోని మిషన్ భగీరథ పైప్ లైన్ ను ధ్వంసం చేసిన ఎర్రం మధు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ కోరారు. రామన్నపేట గ్రామ శివారులోని మంచినీటి ట్యాంక్ వద్ద ఉన్న పైప్ లైన్ ధ్వంసంతో పాటు గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించుకున్నాడని, దీనిపై చందుర్తి పోలీసులకు, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచి భారతి నగేష్ తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసంతో మంచినీటి ట్యాంకు కు కూడా ప్రమాదం ఏర్పడింది.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడం వలన అలాగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఎక్కువ ఉంది ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న అని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినారు.

## దేశ యువత స్వామి వివేక నందుని బాటను అనుసరించాలి

ఎన్‌వైపి జిల్లా కన్వీనర్ ఉత్యం సంతోష్,

మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



దేశ యువత స్వామి వివేక నందుని బాటను అనుసరించాలని నేషనల్ యూత్ ప్రాజెక్ట్ జిల్లా కన్వీనర్ ఉత్యం సంతోష్, 43వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నేషనల్ యూత్ ప్రాజెక్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్వామి వివేక నందుని జయంతి వేడుకల్లో వారు మాట్లాడారు. స్వామి వివేక నందుని సందేశాలు యువతకు ఆదర్శమని తెలిపారు. భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేక నందుడని అన్నారు. అనంతరం ఎన్‌వైపి జిల్లా కన్వీనర్ ఉత్యం సంతోష్‌ను మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ యాదవ రాజు, ఉపన్యాసకులు శ్రీనివాస్‌తోపాటు పలువురున్నారు.

## వెంకట్రావుపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### -టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించిన మచ్చ యాదగిరి

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ఆదివారం నూతన సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను మచ్చ యాదగిరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు ఆరోగ్యకరమైన జీవన శైలిలో ముఖ్యమైన భాగం, ఇవి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతాయని విద్యార్థులకు శారీరక, మానసిక, సామాజిక నైపుణ్యాలను పెంపొందించడంలో చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు, యువకులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్లపెల్లి రవి, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్లాస్ మేట్‌లకు ఆత్మీయ సన్మానం

**ఆత్మనగర్ సర్పంచ్,ఎస్ టి ఓ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి లకు సన్మానం.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎస్ ఎస్ ఎస్సి 199495 బ్యాచ్ క్లాస్ మేట్ ల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని శివాలయం ఆవరణలో పలువురు ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా.. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేసి అత్యధిక మెజారిటీ తో సర్పంచ్ గా గెలిచిన చిలివేరి విజయ విజయ్ గౌడ్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే క్లాస్మేట్ లు జగిత్యాల జిల్లా సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా పనిచేస్తున్న గుండబోయిన గణేష్,మెట్ పల్లి ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జె హెచ్ 143 అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్,విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ జరుపుల వినోద్ కుమార్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే ఆత్మనగర్ ఉప సర్పంచ్ సంపంగి యమున మైసారెడ్డి లను సత్కరించారు.అనంతరం క్లాస్ మెంట్లు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాలెపు నీల,బండ రాజేందర్ యాదవ్,ఆలయ పూజారి మునుగోటి రవిశర్మ,డాక్టర్ అన్నారావు రమేష్,డాక్టర్ మహిపాల్,మేడిచెల్మెల రవీందర్,తుమ్మల రాజిరెడ్డి, బస ధనుంజయ్, చిలువరి మహేష్ గౌడ్,సజ్జనపు అనంతస్వామి,శ్రీరాముల సుభాష్,సుందరగిరి రజిని గౌడ్,నేరెళ్ల శంకర్,తదితరులు పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త



## ఆత్మనగర్‌లో వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో వడ్డెర కుల సంఘ సభ్యుల సమక్షంలో ఆదివారం ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలివేరి విజయ విజయ్,ఉప సర్పంచ్ సంపంగి యమున మైసరెడ్డి,మాజీ ఎంపిపి పాలెపు నీల,బండ రాజేందర్,బట్టు రమేష్,బాన వాసు,జరుపుల వసంత్,లింగం,భరత్, మనోజ్,క్రాంతి,శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు షాకీర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ నాయకులు షాకీర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని 12 వార్డులో ఆదివారం ప్రజల ఆత్మీయ సమ్మేళనం స్థానిక 12 వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ ఫర్హానా స్వగృహం వద్ద జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు 12. వార్డ్ మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ పాల్గొని మాట్లాడుతూ...నేను కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి విభాగం నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూనాను ఈమధ్య జరిగినటు వంటి మెంబర్షిప్ కార్యక్రమంలో రాష్ట్రంలో రెండో స్థానంలో రావడం జరిగింది. నేను మెట్పల్లి పట్టణంలో వివిధ వార్డులలో గ్రామ వార్డ్ సభ్యులుగా,ఎంపీటీసీగా, మున్సిపల్ కౌన్సిలర్ గా గత ఐదు పర్యాయాలుగా గెలుస్తూ వస్తున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాయకత్వంలో నేను మెట్పల్లిలో ఏ వార్డులో లేనంత అభివృద్ధి 12 వార్డు లో చేశాను మళ్లీ మీ అందరూ ఆశీర్వాదాలు ఉండాలని 12 వార్డు కాకుండా మిగతా వార్డులలో మన అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో వచ్చిన 12 వార్డు ప్రజలు కౌన్సిలర్ షాకీర్ ఆత్మీయ అలింగనం చేసుకుని కన్నీటి పర్యంతమై విజయం దిశలో అడుగులు వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది .

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

**మల్లాపూర్ ప్రభాతవార్త**



మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ముగ్గుల పోటీలను నిర్వహించి నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి చింత కవిత, ద్వితీయ బహుమతి కస్తూరి లాస్య వీరు ఇరువురు విజేతలుగా నిర్ణయించ బడ్డారు. వీరికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్ ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేసినారు. ఈ కార్యక్రమానికి కోశాధికారి నూనె శ్రీనివాస్, కార్యదర్శి చింత శశిధర్, మండల ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కస్తూరి స్వప్న, కార్యదర్శి గాదె లిఖిత, కోశాధికారి వడగల ఆమని, శివరామ కిషన్ గుప్తా, కంటాల రాజన్న, ర్యాగల్ల వెంకటేశ్వర్లు, నూనె అంజ నేయులు, కస్తూరి సంతోష్, కస్తూరి రాంప్రసాద్, పాల్గొన్నారు.

# పద్మశాలీల అభ్యున్నతికి కృషి

**డిసీసీ అధ్యక్షులు నందయ్య.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పద్మశాలీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య అన్నారు.పట్టణంలో ఆదివారం జరిగిన పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు,రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మెన్ అడువాల జ్యోతి లు పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. పద్మశాలి కుల సంఘ భవన స్థలం కొరకు ప్రభుత్వ పెద్దల తో మాట్లాడి, స్థలం కేటాయించిన ప్రొసీడింగ్ పత్రాన్ని అందచేయడం జరిగిందన్నారు. అనంతరం పద్మశాలి సంఘ అధ్యక్షులు,బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ ద్యావనపల్లి రాజారాం కు జువ్వాడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించడం జరిగింది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, వెల్లుల్ల సర్పంచ్ గూడూరు తిరుపతి,పద్మశాలి కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవం

**గార్ల,జనవరి11,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో లక్ష్మీనారాయణ స్వామి, గోదాదేవి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవంలో భాగంగా ప్రతి ఏటా ఆనవాయితీగా ఆదివారం స్వామివారి అమ్మవార్లకు వంశపారపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రాల ఉచ్చరణతో పంచామృతాలతో అభిషేకం జరిపించి పట్టువస్త్రాల సమర్పించి గజమాలలతో వైభవంగా అలంకరించారు. భూ, నీల, సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామికి భక్తులు ఇరుకుల్ల సాయి మనోజ్ మనోజ్‌కుమార్-హర్ష దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కుడారై మహోత్సవంలో కూర్చున్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

**మెట్‌పల్లి లో మెగా జాబ్ మేళా కు విశేష స్పందన.**

**200మంది ఉద్యోగాలకు ఎంపిక.**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని, ఇందుకు తన వంతుగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు స్మరణ లో పట్టణంలో ఆదివారం మెగా జాబ్ మేళాను జువ్వాడి శేఖర్ రావు తో కలిసి,నర్సింగ రావు ప్రారంభించారు.కాగా జువ్వాడి నర్సింగరావు,క్రిష్టారావు, శేఖర్ రావు ల సహకారంతో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జాబ్ మేళా కో ఆర్డినేటర్ తుమ్మల సదా శివ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో భాగంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గం లో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా, యువతకు ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.కాగా జాబ్ మేళాలో సుమారు 200 మంది నిరుద్యోగులు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని,వారికి నియామక పత్రాలు అందచేయడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గం లో నిరుద్యోగ సమస్య నిర్మూలన కు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, కొన్ఫెత రాజం,యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలుముల శ్రీనివాసరావు,మేడిపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి,నాయకులు నేరెళ్ల దేవేందర్,నాయిని సురేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రాముని బండ జాతర నూతన కమిటీ ఎన్నిక

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో రాముని బండ జాతర శ్రీ సీతారామస్వామి ఆలయ నూతన కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాముని బండ జాతర ఆలయ కమిటీ చైర్మన్ గా మాదారపు సత్తిరెడ్డి,ఉపాధ్యక్షులు గా కోమటి బాపు రెడ్డి,ఎర్ర రమేష్,సోన్నాయిల రాజు,సిరివెని అశోక్,కారంగుల కృష్ణకర్ రావ్,ప్రధాన కార్యదర్శి గా కందుకూరి పరశురాములు,క్యాషియర్ గా గీసా నర్సయ్య,కార్యవర్గ సభ్యులు గా కరికే దేవయ్య, బండి మల్లయ్య,ఎర్ర సుమన్,కోమటి రాజిరెడ్డి లు నియామకమయ్యారు.ఈ నూతన కమిటీకి సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్,ఉప సర్పంచ్ మొగిలి కర్ణాకర్,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు



అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ రాముని బండ జాతరను వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కు మాజీ గవర్నర్ సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం భవనంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ఆదివారం సన్మానం చేశారు.మండలములోని కేశన్నపల్లె గ్రామ సర్పంచ్ పోతరాజు చంటితోపాటు ఆయా గ్రామాల సర్పంచులను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎంపీ రాజేందర్ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొని సన్మానించారు.గ్రామ స్థాయి నుంచి మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదుగుతూ,ప్రజా సేవలో భాగస్వాములు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు.సన్మానం అందుకున్న సర్పంచ్‌లందరికీ పేరుపేరునా అభినందనలు




తెలియజేస్తున్నామన్నారు.ఐక్యంగా ఉంటూ, సామాజిక అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుమ సోదరులు పాల్గొన్నారు.

## దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

వివిధ దొంగతనాలకు పాల్పడిన దొంగల ముఠాను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్, మేడ్చల్ జిల్లాల్లో దొంగతనాలు పాల్పడి జల్సా లకు అలవాటు పడిన సంగేమ్ జంపయ్య, పూజారి శంకర్, కండెల్లి జయప్రకాష్, గోలు శంకర్ అను నలుగురు పలు దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు. మండల పరిధిలోని కోళ్ల మద్ది గ్రామంలో మోటార్ దొంగతనం, మల్లారెడ్డిపేట గ్రామంలో గొర్రెల దొంగతనం, జగదాంబ తండాలో గ్రామపంచాయతీ కి చెందిన మోటర్ దొంగతనం, ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో వైరు దొంగతనం చేసి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసి తిరుగుతున్నారని తెలిపారు.



మండల పరిధిలోని సముద్రలింగాపూర్ గ్రామంలో దొంగతనం చేసే క్రమంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా నలుగురు వ్యక్తులు పట్టుబడినట్లు వెల్లడించారు. వారిపై మండలంలో జరిగిన వివిధ దొంగతనాల కేసులపై అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## నూతన సర్పంచ్ కు సన్మానం

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు పొన్నం అశోక్ గౌడ్ నూతన సర్పంచ్ గాధ గొని సాగర్,ఉప సర్పంచ్ సందీప్ లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సర్పంచ్ సాగర్ ఇంటిలో పొన్నం అశోక్ గౌడ్ తేనేటీ విందు స్వీకరించారు.ఈ సందర్భంగాఎల్లమ్మ గుడికి వెళ్లే రహదారిలో ఉన్న మురికి కాలువ సమస్య ను సర్పంచ్ సాగర్ పొన్నం అశోక్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ



కార్యక్రమంలో సర్పంచ్ సాగర్,ఉప సర్పంచ్ సందీప్,వార్డ్ మెంబర్ శశి కుమార్,కాంగ్రెస్ నేత మైపాల్ రెడ్డి, న్యాయవాదులు,చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**



స్వతంత్ర సమర యుద్ధ వీరుడు వడ్డె ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాజేశ్వరరావు నగర్ కాలనీలో వేడుకలు నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ కెడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు, గ్రామ సర్పంచ్ పిట్ల బాబు, ముస్తఫా నగర్, లింగన్నపేట గ్రామ సర్పంచ్ లు బండ సుకన్య, పిట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ లు శివంది దేవేందర్, శివరాత్రి నర్సింలు, మరాఠీ బూదయ్య లతోపాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై రాకేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం సంఘీభావం తెలిపారు.దీక్ష 4వ రోజులోభాగంగా కార్యక్రమంలోపాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి,జడ్పీ మాజీ వైస్ చెర్మన్ సిద్ధం వేణు,ఆయా పార్టీల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలునివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవావ్తడ్డే**



ఓబన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ గడ్డం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సౌజన్య, వడ్డెర కుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కూడార్రై మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, తిరుప్పావై 27వ పాశురం గోష్టి, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కూడార్రై పాశురంలో పేర్కొన్న భక్తి తత్వాన్ని ప్రతిబింబించేలా అర్చకులు స్వామివారి మహిమను భక్తులకు వివరిస్తూ ఆధ్యాత్మిక ఉపన్యాసం అందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు మాడంరాజు కృష్ణమాచార్యులు ,సందుగుల వేణుమాధవాచార్యులు, నమలికొండ జయవర్ధన్ , ఆలయ ఈవో మారుతీరావు ఏఈఓ పీసరి రవీందర్, పెద్ది శ్రీనివాస్, అమర్ తదితరులు పాల్గొన్నారు

## కవ్వంపల్లిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.టీపీసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడీగా నియామకమైన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కవ్వంపల్లినీ కలిసిన వారిలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి,సిరిసిల్ల ఏఎంసీ డైరెక్టర్ ఆరేపల్లి బాలు,కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు..

# యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాలు సాధించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్గల్ లో చల్గల్ ప్రీమియర్ లీగ్ సిపిఎల్ 2026 సీజన్ 1 కార్యక్రమానికి హాజరైన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ క్రీడాకారులకు నూతన జెర్సీలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం మానసిక ఉల్లాసం శారీరక దారుడ్యాం పెంపొందుతుందని చల్గల్ వాళ్లంతరి క్షేత్రంలో 10 ఎకరాల్లో క్రీడమైదానం ఏర్పాటుకు కృషి చేస్తున్న జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి,క్రీడా శాఖ మంత్రి వద్దకు విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.దేశానికి యువతరం సేవలు చాలా అవసరమని ప్రపంచలో అత్యధిక సంఖ్యలో భారత దేశంలో ఉన్న యువత చెడు అలవాట్లకు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా క్రీడల ద్వారా స్నేహ భావం శారీరక దృఢత్వం పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని



లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,అబ్బూరి మల్లేశం గౌడ్,నలువల సురేష్, వెంకటేష్ ,కొప్పు మహేష్,బొనగిరి నారాయణ దుమల రాజ్ కుమార్ మ్యకలపవన్,మేక పవన్,నరేష్ ఆర్గనైజర్ లు,గ్రామ యువత,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# తుంగుర్ పాఠశాల 2003-04 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతమంటున్న పూర్వ విద్యార్థులు**

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 200304 సంవత్సరంలో చదువుకున్న ప్రభుత్వ పాఠశాల లోని పూర్వ విద్యార్థులు తమ చిన్నప్పుడు కలిసిమెలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు బీర్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 20032004 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి మిత్ర బృందం, చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆటపాటలతో ఆనందోత్సాహాలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా నిర్వహించుకున్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మొట్టమొదటగా సరస్వతి పూజతో ప్రారంభించి చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రారంభించారు. గతంలో వారు చదువుకున్న పాఠశాలలో వారికి విద్యా బోధన అందించిన ఉపాధ్యాయులతో కలుసుకొని విద్యార్థి దశలో ఉన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వారందరూ వివిధ రంగాలలో స్థిరపడగా, వారికి విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించారు.సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాటి చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు ప్రేమతో పలకరించుకుంటూ గత స్మృతులతో మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి ఆటపాటలు చిలిపి పనులు ఆనాటి ఆనందం ఎప్పుడు జీవితంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు. తమ తోటి మిత్రులు ఎవరెవరు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని వారి జీవితంలో జరుగుతున్న అనుభవాలను ఒకరికొకరు ప్రేమతో పంచుకుంటూ చిన్ననాటి మిత్రులందరికీ ఎక్కడ ఉన్నా ఆనందంగా ఉండాలని అందరం ఇలా కలుసుకోవడం మరుపురాని జ్ఞాపకం అని జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆనందాలలో ఈరోజు జరుపుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం మర్చిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని తెలిపారు.చిన్ననాడు తమకు విద్యా బోధనలో నేర్పించిన గురువులకు తమ ఈ స్థాయిలో నిలబడటానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ మళ్లీ అవకాశం ఉంటే ఇలాంటి ఆనందకరమైన కలయికతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకుందామని నిర్ణయించుకున్నారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత తుంగూరు గ్రామంలో పూర్వ విద్యార్థుల కలయిక గత జ్ఞాపకాల స్మృతులతో ఆనందంగా సాగింది. ఎంత కాలం గడిచిన స్నేహం చిరకాలం నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా స్నేహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 200304 పదవ తరగతి విద్యార్థులు, మరియు వారితో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు వారికి విద్యాబుద్ధులు నేర్పించినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తక్షిల పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

-అచ్చతెలుగు సంప్రదాయానికి నిలువుటద్దం

-తక్షి ల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

-రంగురంగుల ముగ్గులు.. గంగిరెద్దుల కోలాహలం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని తక్షిల పాఠశాల లో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణం ఒక చిన్నపాటి పల్లెటూరిని తలపించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు.విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో పాఠశాల ముంగిటను తీర్చిదిద్దారు. సంక్రాంతి ప్రాముఖ్యతను చాటిచెప్పే గొబ్బెమ్మలతో ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, మరియు కోలాటం వంటి ప్రదర్శనలు చూపర్లను మంత్రముగ్ధులను చేశాయి.పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు కలిసి భోగి మంటలు వేసి పాత సామాగ్రిని, చెడును తొలగించి, కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సంక్రాంతి ప్రత్యేక వంటకాలైన అరిసెలు, మురుకులు మరియు పొంగలిని అందరూ కలిసి పంచుకుని పండుగ రుచులను ఆస్వాదించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో మన సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని, వాటిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మన పండుగల వెనుక ఉన్న గొప్పతనాన్ని కూడా తెలుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పాల్గొని ముగ్గులను పరిశీలించారు. అనంతరం ప్రతిభ చాటిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి,సింగం పద్మ, పిండేరు భానుప్రియ, మేరు సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## అలిశెట్టి అక్షరాలు...సమాజ హితాన్ని కోరాయి..

**-సినీ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



అలిశెట్టి రచనలు కణికలు లాంటివి, ఆయన సాహిత్యం సమాజ హితాన్నికోరాయి, యువతరానికి అలిశెట్టి సాహిత్యం ఆదర్శంగా నిలిచిందని సినీ కథా రచయిత అలిశెట్టి జీవిత సాఫల్య పురస్కార గ్రహీత పెద్దింటి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమం స్థానిక శివసాయి రెసిడెన్సీ యందు నిర్వహించారు. అలిశెట్టి చిత్ర పటానికి డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూల మాలలు వేసి రెండు నిమిషాలు మోనం వహించి ఘనంగా నివాళులర్పించారు. అలిశెట్టి సాహిత్య అవార్డ్స్ ను ఉరిమల్ల సునంద, లక్కరాజు శ్రీలక్షీ మ్మ, మేరుగు అనూరాధ, మాదురి అనిత, కోరుకంటి కిరణ్మయి, మద్దెల ప్రభాకర్, నవీన్ లకు డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కవుల కవయిత్రుల అలిశెట్టి కవితగానం అలరించింది. ప్రముఖ కథా రచయిత కె.వి. నరేందర్, కవయిత్రి అయిత అనిత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయినపల్లి ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ చిందం సునీత, వంగ గీతారెడ్డి, టి.వి. సూర్యం, గెటప్ శ్రీనువాస్, రాజా రామ్ మోహన్ రెడ్డి, ములస్తం లావణ్య, గంగం జల, రాధ, రమాదేవి, రఘు వర్మ, రుద్ర మాణిక్యం, సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గోదా రంగనాయకుల కళ్యాణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం నిజామాబాద్ రోడ్ లోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయ సమీపంలో అధునాతనంగా నిర్మించిన గోదా, లక్ష్మీ మ్మదేవి,సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు 27వ రోజు కూడా రై ఉత్సవం ఘనంగా జరిగింది. గోదా రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చాలామంది మాతలు, కుడారై నోము నోచుకున్నారు. ఈ ఉత్సవంలో పాల్గొనడానికి భక్తుల తాకిడి ఎక్కువై ఆలయంలో నిల్చుడానికి కూడా చోటు లేకుండా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు అన్న ప్రసాదం అందించారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు యంషాని మహేష్, సుజాత, దంపతులు మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో.. ధ్రు!!వ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్!! పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరై



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సంస్థ ఎండి ..డాక్టర్ శ్రీకర్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో 250 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరు పేదలకు వైద్య శిబిరం ఓ వరం లాంటిదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,వార్డు సభ్యులు బుజ్జ శ్రీనివాస్, సుదగొని పర్శరాములు, దరిపల్లి రమ్యశ్రీ, దుర్గం హైమావతి, పోతుగంటి రమేష్,నాంపల్లి శంకరయ్య ,నార్ల అశోక్, గుర్రం జగదీష్,కమ్మం సుధాకర్, బొతు గంగాధర్,సుదగోని సది,ధరిపెల్లి వేణు, బినపెల్లి సంపత్,తదితరులు ఉన్నారు.

## మానకొండూర్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు..

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా వెల్డి గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు ఎన్నికైన్నట్లు ఆదివారం తెలిపారు. తమ నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మండల సర్పంచులకు, కాంగ్రెస్ నేతలకు పెంచాల కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## రేణికుంట లో ఘనంగా శ్రీ ఒడ్డె ఓబన్న 219 జయంతి వేడుకలు.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోస్వాతంత్ర సమరయోధుడు శ్రీ ఒడ్డె ఓబన్న 219 జయంతి వేడుకలు సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూబ్రిటీష్ నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు, అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీశాలి ఒడ్డె ఓబన్న రాయి కొట్టే చేతులే అయిన,దేశ నిర్మాణానికి బలమైన పునాది వేసరాని, ఒడ్డె కులానికి గర్వకారణమైన మహానుభావుడు శ్రీ ఒడ్డె ఓబన్న జ్ఞాపకాలను స్మరించుకొని ఆయన చూపిన శ్రమ మార్గంలో నడవాలని కోరారు..కార్యక్రమంలోసర్పంచ్ ఎలుక అంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులుతాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి అనిల్ ,బోయిని సంగీతసతీష్, తమ్మనవేణి స్వప్నరాములు, గోనెలస్వప్న సది, కుంభం లక్ష్మీ అశోక్ భవాండ్ల ప్రవీణ్, బోయిని లావణ్య సతీష్, కొరి వంశీ, కనపర్తి వెంకటవ్వ చంద్రశేఖర్ బోయిని శంకరయ్య,వడ్డెర సంఘం గ్రామ అధ్యక్షులు పల్లపు ఎలయ్య, సంఘ సభ్యులు బోదాసు తిరుపతి ,ప్రవీణ్, శ్రీనివాస్, రవి,లింగయ్య, పల్లపు కొమురయ్య,కుంచం కుమార్, శివరాత్రి నర్సింగ్,రాజు, తిరుపతి ప్రశాంత్,చెందు దున్నపోతుల సమ్మయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో.. ధ్రువ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరై ఉచిత వైద్య



శిబిరాన్ని ప్రారంభించారు. సంస్థ ఎండి ..డాక్టర్ శ్రీకర్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో 250 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరు పేదలకు వైద్య శిబిరం ఓ వరం లాంటిదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,వార్డు సభ్యులు బుజ్జ శ్రీనివాస్, సుదగొని పర్శరాములు, దరిపల్లి రమ్యశ్రీ, దుర్గం హైమావతి, పోతుగంటి రమేష్,నాంపల్లి శంకరయ్య ,నార్ల అశోక్, గుర్రం జగదీష్,కమ్మం సుధాకర్, బొతు గంగాధర్,సుదగోని సది,ధరిపెల్లి వేణు, బినపెల్లి సంపత్,తదితరులు ఉన్నారు.

## గురు తేజ్ మహరాజ్ షహీద దివస్ వేడుకల్లో పాల్గొన్న కవ్వంపల్లి...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
సిక్కు గురు తేజ్ బహదూర్ మహరాజ్ వీర మరణం పొంది 350



సంవత్సరాల వుతున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సిక్కు సోదరులు నిర్వహించిప్రత్యేక వేడుకలకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా సిక్కు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే వెంట బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, సాదిక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**
రేనాటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా ఆదివారం జరిగాయి. కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం చేశారన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచిన యోధుల్లో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. వడ్డే ఓబన్న కేవలం వడ్డెర కులానికి కాకుండా భారతదేశ ప్రజలందరి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం తెగించి పోరాడిన యోధుడు అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ జయంతిని అధికారికంగా నిర్వహించడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్ ప్రకాష్, జిల్లా వడ్డెర సంఘం ప్రతినిధులు బి. సమ్మయ్య, సిహెచ్ రాజ్ కుమార్, సిహెచ్ పద్మ, ఓ రమేష్, ఎస్. ఉప్పలయ్య పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## నవాబుపేట గ్రామ అభివృద్దే ప్రధాన ఎజెండా సర్పంచ్ గూళ్ల రజితరాజు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం నవబుపేట గ్రామ నూతన సర్పంచ్ గూళ్ల రజితరాజు గ్రామ అభివృద్దే ప్రధాన ఎజెండగా గ్రామస్థుల సహకారం, పాలక వర్గం తో కలిసి సమిష్టిగా ముందుకు సాగుతామని ప్రభాత వార్త తో అంటున్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక చొరవతో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో అన్ని వార్డులలో దగ్గర ఉండి ఆదివారం రోజు 20వాట్స్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. గ్రామంలోని ప్రధాన దారులు, చౌరస్తా, క్రాసింగ్ ల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేశారు.ఇప్పటి వరకు 12వ వార్డులో 9నెలలుగా పెండింగ్ లో ఉన్న మంచి నీటి పైప్ లైన్ మరమ్మత్తు, 1వ వార్డులో మంచి నీటి గేట్ వాల్ పునరుద్దరణ, 6వ వార్డులో మంచి నీటి బోర్ వెల్ మరమ్మత్తు ప్రజా పనులు పూర్తి చేయించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాల గురించి ఆరా తీయడం వెంటనే ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ వెంట గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కెనాల్ లో ఇసుక లారీ బోల్తా...
## -- డ్రైవర్ సురక్షితం...

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం కొండపాక ఇసుక రీచ్ నుండి టిఎస్ 08 యుడి 9519 నెంబర్ గల లారీ ఇసుక లోడ్ కరీంనగర్ వైపు రెడ్డిపల్లి నుండి అర కిలోమీటరూ దూరం వెళ్లగా అక్కడ గల కెనాల్ వద్ద చిన్న దారి కి రివర్స్ తీసుకుంటుండగా లారీ అదుపు తప్పి కాలువలో పడింది. కానీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. దీంతో ఇసుక లారీ, ఇసుక రీచ్కు వెళ్లే దారి గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## సింగరేణి మనుగడపై కుట్రలు ఆపాలి

### జెన్కో పేరుతో ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ మనుగడను దెబ్బతీసే విధంగా కుట్రలకు పాల్పడుతోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) తీవ్రంగా విమర్శించింది. మణుగూరు పీకే ఓసీ–2, డీప్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే అప్పగించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. జెన్కో పేరుతో ప్రైవేటు సంస్థలకు గనులను అప్పగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య స్పష్టం చేశారు.కేంద్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంసింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాదగిరి సత్తయ్య మాట్లాడారు. 136 ఏళ్ల చరిత్ర కలిగిన, దేశంలోని నవరత్న సంస్థలలో ఒకటైన సింగరేణి సంస్థను రాజకీయ జోక్యాలతో నిర్వీర్యం చేయాలని గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సమావేశం కర్రావుల మహేష్ (ఏరియా ఉపాధ్యక్షులు) అధ్యక్షతన జరగగా, గంగిశెట్టి నరసింహులు (ట్రెజరర్), మేడ రాముర్తి, సాయవేణి సతీష్, పలువురు పిట్ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతే శ్రీరామరక్ష

### -- ఎంవిఐ కంచి వేణు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

రోడ్డు భద్రతే శ్రీరామరక్ష అని, వాహనాల్లో పరిమితికి మించి లోడ్, ప్రయాణికులను రవాణా చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయని హుజూరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రహదారిపై వాహనాలను ఆపి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. అధిక బరువు వల్ల వాహనం బ్రేకులు సరిగ్గా పడవని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతాయని, పరిమితికి మించిన బరువు వల్ల టైర్లు పేలిపోయే అవకాశం ఉందని, ఓవర్ లోడ్ వాహనాల వల్ల రోడ్లు త్వరగా పాడైపోతాయని అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడు నెలల పాటు రద్దు చేసి, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లో సూచించిన గ్రాస్ వెహికల్ వెయిట్ ను ఎప్పుడూ మించకూడదని అన్నారు. ప్రయాణికుల వాహనాల్లో సీటింగ్ సామర్థ్యం మేరకు మాత్రమే ప్రయాణించాలని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించినప్పుడు, అదనపు లోడ్‌ను డ్రైవర్/యజమాని స్వంత ఖర్చుతో అక్కడే అన్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డుకు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఎంపిక

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షులు, ప్రజాకవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు, అంతర్జాతీయ స్థాయి వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత నాగుల సత్యం గౌడ్ కు ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో సత్యం గౌడ్ కు అవార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణా రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ, నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీ రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ సత్యం గౌడ్ రచనలు సామాజిక, ఆధ్యాత్మిక రంగానికి వెలకట్టని విలువలన్నారు. సత్యం గౌడ్ తన రచనల ద్వారా సమాజానికి మేలు చేస్తున్నారని అన్నారు. అనంతరం అవార్డు గ్రహీత సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనవసర ఆందోళనలను తగ్గించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత పొందుతారని, ఇతరులకు నష్టం కలిగించకుండా బ్రతికిన వారే గొప్ప వ్యక్తులవుతారని అన్నారు. సత్యం గౌడ్ కు అవార్డు రావడం పట్ల పలువురు మేధావులు, రచయితలు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



## స్వర్గం రవికి పరామర్శ

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హైదరాబాద్ సైనిక్ పురిలో ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గం రవి తల్లి స్వర్గం సరోజ దశదిన కార్యక్రమం ఆదివారం నిర్వహించగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అండగా ఉంటామని





హామీ ఇచ్చారు.

**-- పరామర్శించిన ప్రణవ్...**

కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హైదరాబాద్ సైనిక్ పురిలో ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గం రవి తల్లి స్వర్గం సరోజ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రణవ్ వెంట కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, గ్రామ సర్పంచ్ ముండేద్దుల నాగరాజు, మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్ గౌడ్, గాజుల శ్రీనివాస్, బొల్లపల్లి రవి, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం...

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన ఉప్పుల జమున ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో వారి కుటుంబానికి సాయం చేయాలని జమున కుమారుడు రాజేష్ తోటి స్నేహితులు 2011-12 విద్యా సంవత్సరం వివేకవర్ధని హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు రాజేష్‌కు 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జమున చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రాజేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా గ్రామ నాయకులు, పాలకవర్గం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాలకవర్గం, తోటి స్నేహితులు బండి కళాధర్, గుడికందుల మధు, పిల్లల రాజు, కొమురయ్య, శ్రీశైలం, కుమారస్వామి, రాజు, రవి, దెబ్బ నాగరాజు, జక్కు నాగరాజు, నరిగే నాగరాజు, ఏ. సాయిరాం, డి. పవన్ కళ్యాణ్, సిహెచ్ హరికృష్ణ, టి. రాజ్ కుమార్, జి. ప్రశాంత్, ఎం. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా గూడూరు గ్రామంలో పాత హైస్కూల్ ఆవరణంలో గ్రామ ఉద్యోగులు, గ్రామ యువత ఆధ్వర్యంలో జీవన్ బ్లడ్ బ్యాంక్ హన్మకొండ వారి సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన యువత ఎంతో



ఉత్సాహంగా, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రక్తదానం చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడటం అనేది గొప్ప కార్యం అని, రక్తానికి ప్రత్యామ్నాయం ప్రపంచంలో ఇంత వరకు ఎక్కడ కనుగొనబడలేదని, రక్తదానం ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడగలమన్నారు. గ్రామానికి చెందిన 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగి జక్కు రజనీకాంత్, బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గాజుల రమేష్, గుడికందుల సురేష్, కొమ్ము నాగరాజు, గన్నెబోయిన సందీప్, బండి అఖిల్, ర్యాకం సుధాకర్, నద్దునూరి కుమార్, బండి సురేష్, జక్కు దిలీప్, అచ్చే అరుణ్, బూడిద రాణేష్, అంకతి రాజ్ కుమార్, గాజుల నరేష్, మాడిశెట్టి శివకృష్ణం రాజు, జక్కు రాజేష్, గాజుల రమేష్, గుడికందుల మధు, అవునూరి రంజిత్ కుమార్, పత్తిపాక బలరాం, కుమ్మరి ప్రసాద్, చేరాల సదానందం, బండి నాగరాజు, రవి, వంశీనంద్, బత్తిని రాజ్ కుమార్, ఉప్పు శివ రాజ్, చేరాల రవి, సదానందం, కుమ్మరి రాజు, నన్నెబోయిన శ్రీశైలం, గాజుల రామకృష్ణ, పిల్లల శ్రీనివాస్, పాక కుమారస్వామి, నన్నెబోయిన తిరుపతి, పాక నాగరాజు, చల్లూరి శ్రీధర్, పిల్లల రాజు, అచ్చే మురళి, పత్తిపాక విష్ణు, వెంగళ శివానందం లు పాల్గొన్నారు.

## వేదికపై కాంగ్రెస్ నేతల ముష్టియుద్ధం

**మాజీ మహిళా కార్పొరేటర్ చేయి చేసుకున్న వ్యవహారం కలకలం**

**నేతను లాక్కెళ్లిన ఖాకీలు..**

**తికమకలో ప్రజలుమంత్రుల సాక్షి గా**

**గోదావరిఖని ప్రజాసభలో ఉద్రిక్తత**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ప్రజాసభ వేదికపై చోటుచేసుకున్న ఘర్షణ పార్టీ ప్రతిష్టకు మచ్చగా మారింది. గోదావరిఖనిలో ఆదివారం నిర్వహించిన ప్రజాసభలో కాంగ్రెస్ నేతల మధ్య మాటల తూటాలు చివరకు ముష్టియుద్ధానికి దారితీశాయి. ఈ ఘటనలో ఓ మాజీ మహిళా కార్పొరేటర్ ఓ కాంగ్రెస్ నేతపై చేయి చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రజాసభ జరుగుతుండగానే వేదికపై అకస్మాత్తుగా నేతల మధ్య వాగ్వాదం చెలరేగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉద్రిక్తతకు దిగారు. పరిస్థితి అదుపు తప్పడంతో మాజీ మహిళా కార్పొరేటర్ ఆ నేతపై చేయి చేసుకోవడం సభలో కలకలం రేపింది. వేదికపై ఏం జరుగుతోందో అర్థం కాక ప్రజలు అయోమయంలో పడిపోయారు. సమావేశంలో పాల్గొన్న మంత్రుల సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆ నేతను వేదిక నుంచి లాక్కెళ్లారు. ఖాకీల జోక్యంతో ఘర్షణకు తాత్కాలికంగా తెరపడినప్పటికీ, సభా ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పార్టీ క్రమశిక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్న ఈ ఘటనపై అధిష్ఠానం ఎలా స్పందిస్తుందోనన్న ఆసక్తి నెలకొంది. మంత్రుల సమక్షంలోనే ఇలాంటి ఘటన జరగడం కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది.



# స్వర్ణకారుల క్రికెట్ కప్ గోదావరిఖనికే

-జిల్లా స్వర్ణకార సంఘం తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో ఉత్సాహం - నాలుగు రోజుల టోర్నీ

**-ఫైనల్‌లో హోరాహోరీ పోరు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిధిలోని 14 మండలాల స్వర్ణకారుల మధ్య గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉత్కంఠభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గోదావరిఖని, పెద్దపల్లి జట్లు తలపడగా గోదావరిఖని జట్టు అద్భుత ప్రదర్శనతో పెద్దపల్లి జట్టుపై విజయం సాధించి పెద్దపల్లి జిల్లా స్వర్ణకార క్రికెట్ కప్‌ను కైవసం చేసుకుంది. నేతల చేతుల మీదుగా ట్రోఫీ ప్రదానంవిజేత గోదావరిఖని జట్టుకు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం



అధ్యక్షులు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్‌తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు ట్రోఫీని అందజేశారు. స్ఫూర్తినిచ్చిన క్రీడా వేడుఈ టోర్నమెంట్ స్వర్ణకారుల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని నింపిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమం అంతటా క్రీడాభిమానుల ఉత్సాహం కనిపించిందని తెలిపారు.

# సింగరేణి సమస్యలపై మహాసభలతో పోరాట స్ఫూర్తి

-సిఐటియు ఆర్జీవన్ బ్రాంచ్ 9వ మహాసభల్లో నేతల పిలుపు

-బొగ్గు బ్లాకుల వేలం కార్మికుల భవితకు ప్రమాదం

**-ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో పెద్దఎత్తున పాల్గొనాలి**

గోదావరిఖని ,ప్రభాతవార్త;



సింగరేణి కార్మికుల సమస్యలపై అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు స్పష్టం చేశారు. ఆర్జీవన్ బ్రాంచ్ 9వ మహాసభలు వోడ్నాల రాజమల్లు నగర్‌లోని జి.సదయ్య ప్రాంగణం, శ్రామిక భవన్ సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల జెండా ఆవిష్కరణతో మహాసభలు ప్రారంభమయ్యాయి. కేంద్ర విధానాలపై విమర్శలుముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలం ద్వారా అమ్మేస్తోందని విమర్శించారు. ఈ చర్యలకు కాంగ్రెస్ సమర్థించడం దురదృష్టకరమన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకులను కాపాడుకోవడంతో పాటు కొత్త లేబర్ కోడ్ల రద్దు కోసం ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లపై కేరళ తరహా తీర్మానం కావాలిఅసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుపై కేరళ తరహాలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. మెడికల్ బోర్డు, మస్టర్ సమస్యలపై ఆందోళనరిటైర్మెంట్‌కు ముందు మెడికల్ బోర్డుకు పిలవకపోవడంతో అబ్సెంటిజం పెరుగుతోందన్నారు. 150 మస్టర్లు చేయని వారికి ఇంక్రిమెంట్లు కట్ చేయడం, డిస్మిస్సులు ఆపామని చెప్పినా ఇప్పటివరకు స్పష్టమైన సర్క్యులర్ విడుదల కాకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వకపోవడం వల్ల నష్టం జరిగిందని, మున్సిపాలిటీ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఎన్నికల డ్యూటీ చేసిన సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలుఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు, ఆర్జీవన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, కార్యదర్శి మెండె శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, తోట నరహరిరావు, ఉపాధ్యక్షులు ఎస్.కే.గౌస్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, ఆసరి మహేష్, దాసరి సురేష్, పుప్పాల శ్రీనివాసరావు, పెద్దపల్లి శశికిరణ్, అనబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి, జంగాపల్లి మల్లేష్, ఈద వెంకటేశ్వర్లు, పెనుమల్ల శ్రీనివాస్‌తో పాటు బ్రాంచ్‌కు చెందిన సుమారు 80 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షునికి సన్మానం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు ఆదివారం ఘనంగా సన్మానించారు. మంథని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత వారం రోజులుగా వాసవి కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్ర సప్తహం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరు కాగా ఘనంగా సన్మానించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతల రాజు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలమాచి ప్రభాకర్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తాటిపల్లి దేవయ్య, గుండయ్య, దొంతుల సురేష్ తదితరులున్నారు.

# ముగ్గుల పోటీలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని మొట్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తుల మనోహర్ రావు తెలిపారు ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 2000 వేలు ద్వితీయ బహుమతి 1000 రూపాయలు తృతీయ బహుమతి 500 రూపాయలతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఇవ్వనున్నట్లు సర్పంచ్ తెలిపారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీనివిజ

# గుజ్జుల కుమార్‌కు కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారు

**-ప్రకటించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రానున్న పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గుజ్జుల కుమార్‌కు కౌన్సిలర్ అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ విజయ రామారావు ఆదివారం ప్రకటించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు గుజ్జుల కుమార్ తన సొంత ఖర్చులతో నూతనంగా నిర్మించిన కమాన్‌ను కాలనీ వాసులతో, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5వ వార్డు అయిన టీచర్స్ కాలనీలో రూ.3.1 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటికి త్వరలోనే శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరంలో టీచర్స్ కాలనీ అభివృద్ధికి రూ.53 లక్షలు కేటాయించడం జరిగిందని, టీచర్స్ కాలనీ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.3.54 కోట్ల నిధులను వెచ్చించడం జరిగిందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను



ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున గుజ్జుల కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ వాసులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా రంగాపూర్‌లో జరుగుతున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) శీతాకాల శిబిరం ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గంట రమేష్, ఉప సర్పంచ్ కొండా శ్రావణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాల అధినేత అల్లేంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవ చేయడానికి ఈ జాతీయ సేవ పథకం ఒక వేదిక లాంటిందని, ఇందులో ఉన్న మంచి అలవాట్లు నేర్చుకొని భవిష్యత్తులో సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను ప్రదానం చేశారు. సర్పంచ్ గంటా రమేష్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరంగా ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు చాలా అద్భుతంగా సేవ చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఎ సమద్, అధ్యాపకురాలు ఆమని తదితరులున్నారు.

# వడ్కపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వడ్కపూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ మొగురం రాజేశం సహకారంతో కరీంనగర్ రెనే హాస్పిటల్ వైద్య సిబ్బంది డాక్టర్ బంగారు స్వామి, రజిని, ప్రియదర్శిని రాకేష్, ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహంచారు. ఈ వైద్య శిబిరంలో మలేరియా, డెంగు, వైరల్ విషపు జ్వరాలు, కామెర్లు, ఆస్తామా, బీ.పీ.టీ.బీ, షుగర్, కంటి, చెవి, ముక్కు, గొంతు, వరి బీజం, థైరాయిడ్, గర్భసంచి, వాంతులు, రక్తహీనత, ఫిట్స్, దగ్గు దమ్ము కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, పసిరికలు, నరాల బలహీనత, మూత్రపిండా వ్యాధులు, ఏసిడిటి, అన్ని రకాల ఆరోగ్య సమస్యలు చూసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 150 మందికి పరీక్షలు నిర్వహించారు. 50 మందికీ సమస్యలతో బాధపడుతున్న వారిని రిఫర్ చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడి పొదగకుండానే పిల్లలు తయారీలో రాణిస్తున్న యువకుడు

గంగాధర, ప్రభాత వార్త

గుడ్లపై కోడి పొదగకుండానే పిల్లలను ఉత్పత్తి చేసే ఇంక్యూ బెటర్ ల తయారిపై ఓ నిరుపేద యువకుడు ప్రత్యేక దృష్టి సాధించి మంచి ఆదాయాన్ని పొందుతున్నాడు, స్వల్ప పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జిస్తున్న ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో అద్భుతమైన ఇంక్యుబేటర్ తయారు చేయడం ఎంతోమందికి ఉపయోగకరమే కాకుండా, స్వయంకృషితో తక్కువ ఖర్చులో తన మేధస్సు తో తయారుచేసిన పరికరం తీరు ను పలువురు ప్రశంసిస్తున్నారు,,,, వివరాల్లోకి వెళ్తే గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన కోలకాని సంపత్ అనే యువకుడు ఇంక్ బేటర్ లను తయారుచేసి ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నాడు ఎనిమిదవ తరగతి వరకు చదువుకున్న సంపత్ తన తల్లిదండ్రుల దగ్గర ఆర్థిక స్తోమత లేక చదువుకోలేదు. దీంతో సంపత్ తన సొంత తెలివితో ముందుగా నాటు కోళ్ల పెంపకం ప్రారంభించారు,. గుడ్లపై కోళ్లను పొదిగిస్తూ పిల్లలను పెంచడం ఆలస్యంగా మారింది, దీన్ని గ్రహించిన సంపత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ గా మారింది, అనంతరం కోడి పిల్లల ఉత్పత్తికి ఇంక్యూ బెటర్ లను తయారి పై దృష్టి పెట్టాడు.ఇంక్యూ బెటర్ ల తయారి పై ఏర్పడిన లోపల వల్ల వేసిన గుడ్లు చిన్న




లోపాలను అధిగమించడానికి యూట్యూబ్లోని ఇంక్ బెటర్ల తయారీ విధానాన్ని అనుసరించాడు. విధానం పై పట్టు సాధించిన కోలకాని సంపత్ కొంతకాలంగా ఇంక్యూ బెటర్ల ను స్వయంగా తానే తయారు చేస్తూ అమ్మకాలు కూడా సాగిస్తున్నారు , స్వల్ప పెట్టుబడి తో అధిక లాభాలు ఇంక్యూ బెటర్ ల తయారీకి ఖర్చు స్వల్పంగానే ఉంటుంది కేవలం 2000 రూపాయల ఖర్చుతో తయారు చేసే ఇంక్యూ బెటర్ లను 4వేల వరకు అమ్ముకము చేస్తూ ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నడు, కరీంనగర్ జిల్లాకు చెందిన కో లకాని సంపత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అనేక గ్రామాలకు వందలది ఇంక్ బెటర్ లను అమ్మకం చేసి దీన్నే జీవనోపాధి గా ఎంచుకున్నాడుకొలకాని సంపత్ తయారీ విధానం ఇలా ఉంటుంది చేపలకు వినియోగించే ఒక థర్మకోల్ డబ్బా వైర్లకు చుట్టే ఒక టేపు కంప్యూటర్లో అమర్చి చిన్న ఫ్యాన్ రెండు

హోల్డర్లు రెండు అరవై వాట్స్ బల్బులు థర్మ స్టార్టర్ ఇంక్యూ బెటర్ తయారీ అవసరం తర్మాకోల్ డబ్బాలో వేడి తగ్గకుండా ఉండేలా టేప్ తో డబ్బా చుట్టూ చుట్టాలి ఆ తర్వాత డబ్బా లోపల కంప్యూటర్ ఫ్యాన్ తో పాటు హోల్డర్లను బిగించి బల్బులు అమర్చారి థర్మాస్టర్ బయట కనిపించేలా అమర్చుకొని కరెంటు కనెక్షన్ ఇవ్వాలి దీంతో ఇంక్ బెటర్ తయారీ విధానం పూర్తిగా



డబ్బు సైజును బట్టి కోడిగుండ్ల ను ఇంక్ బెటర్ లలో వరుస క్రమంలో పేర్చి బల్బులు ఆన్ చేసి 21 రోజులు ఉంచితే పిల్లలు ఉత్పత్తి అవుతాయి ఆ తర్వాత రెండు రోజులలో కోడి పిల్లలను బ్రూటింగ్ పెట్టి బయట వేస్తే సరి,

# చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నేర్పుతానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఒకటో వార్డు నాలుగో వార్డ్ ఏడో వార్డు పదో వార్డులలో 15 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ఆయన మాట్లాడారు చొప్పదండిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు అభివృద్ధికి వెనకాడ బోనాన్ని అన్నారు ప్రతి వార్డుకు నిధులను కేటాయించి సంపూర్ణ అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వము చొప్పదండి పట్టణాన్ని నిర్లక్ష్యం చేసిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు నిరుపేదలకు సన్నబియ్యంతో కడుపునిండా తిండి పెడుతున్న ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలే మళ్లీ మున్సిపల్ ఎన్నికలలో ఫలితాలను ఇస్తాయని అన్నారు మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేస్తుందని పేర్కొన్నారు పేదలకు రేషన్ కార్డులను అందజేసిన గంట కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు మేనేజర్ ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్



రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందువైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ నాయకులు పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్రెడ్డి మావురం రాములు కదారి శంకర్ కూనమల్ల రాజశేఖర్ మహిళా నాయకురాలు గుంటి స్వరూప పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా గంగాస్వామి



మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షులుగా నక్క రాజయ్య, అధ్యక్షులు గా పూడూరి గంగ స్వామి, ఉపాధ్యక్షులుగా నక్క సురేష్, మ్యాదరి వంశీ వర్ధన్, ప్రధాన కార్యదర్శి ముద్దమల్ల స్వామి, సంయుక్త కార్యదర్శి జక్కుల బాబయ్య, కాంపల్లి శేఖర్, కోశాధికారి మాదుగుల వెంకటస్వామి, సలహాదారులు శనిగరపు తిరుపతి, ముద్దమల్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిసె రవి, లీగల్ అడ్వైజర్ బొల్లి కిషన్ ఎన్నికైనట్లు అధ్యక్షులు గంగా స్వామి తెలిపారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రామడుగు ప్రభాతవార్త,

రామడుగు మండలం వేదిర గ్రామంలో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి ఇరవై లక్షల రూపాయిల నిధులతో సైడ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి బీసీల అధ్యక్షుడు పూల ఆంజనేయులు గౌడ్ వెదిరే సర్పంచి శనిగరం అంజన్ కుమార్ మాజీ సర్పంచులు బాల గౌడు కోల రమేష్ , హనుమంతు, అంజని ప్రసాద్ స్వామి, లేఖరాజు, శ్రీనివాస్,మహేష్ ,నరేష్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, గాదం మాణిక్యం,చంటి వెంకటేష్, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## భక్తుడు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందించిన పోలీసులు

మల్యాల / ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఆదివారం వికారాబాద్ జిల్లాకు చెందిన బాలకృష్ణ అనే భక్తుడు తన స్నేహితులతో కలిసి కొండగట్టుకు రాగా, కార్ పార్కింగ్ చేస్తున్న సమయంలో తన ఐఫోన్ పడిపోయింది, వెంటనే బాలకృష్ణ కొండపైన ఉన్న అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించగా, వారు సెల్ఫోన్ ఆచూకీ కై మైక్ ద్వారా అనౌన్స్ చేశారు, కాగా అట్టి సెల్ ఫోన్ దొరికిన మరో భక్తుడు వెంటనే అవుట్ పోస్ట్ పోలీసులకు అందజేశారు, దీంతో సదరు భక్తుడు బాలకృష్ణ ను పిలిపించి అన్ని వివరాలను తెలుసుకొని సెల్ ఫోన్ ను అందజేసినట్లు అవుట్ పోస్ట్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు వెంకటేష్, సంతోష్ తెలిపారు,

## ముగ్గుల పోటీలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం పోతారం గ్రామం లో ఆదివారం జగిత్యాలకు చెందిన జానకి చెస్ట్ హాస్పిటల్ వైద్యులు ధీరజ్ రావు ఆముక్త మాల్యద ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గు ల పోటీలను నిర్వహించారు, గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు, పలువురు మహిళలు ముగ్గుల పోటీలు వేయడానికి ఉత్సాహంగా ముందుకు రావడం తో ముగ్గుల పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపలకల గోదాదేవి, మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు తోపాటు స్థానికులు పాల్గొన్నారు,.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి



చొప్పదండి ప్రభాతవార్త,

వార్త జాతీయ దినపత్రిక రూపొందించిన 2026 ఆంగ్లమాన సంవత్సర క్యాలెండర్ను చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన వార్త క్యాలెండర్ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్త దినపత్రిక నాటినుండి నేటి వరకు ప్రజల పక్షాన నిలిచిందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం కు విన్నవించేలా కృషి చేస్తుందని అన్నారు వార్త అందిస్తున్న సేవలు అభినందనీయమని వార్త దినపత్రికను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందువైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ నాయకులు పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్రెడ్డి మావురం రాములు కదారి శంకర్ కూనమల్ల రాజశేఖర్ మహిళా నాయకురాలు గుంటి స్వరూప పాల్గొన్నారు

# వేములవాడ 11వ వార్డులో భారీగా నకిలీ ఓట్లు నమోదు

**జిల్లా మాజీ ఏబీవీపీ అధ్యక్షులు మోహన్**

**వేములవాడ మునిసిపల్ ముందు వినతి పత్రాలను దగ్ధం**



**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు మాజీ ఏబీవీపీ జిల్లా అధ్యక్షులు పుప్పాల మోహన్ 11వ వార్డులో భారీగా నకిలీ ఓట్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో వినతి పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ వేములవాడ 11వ వార్డులో భారీగా ఇతర ప్రాంతాల వారి ఓట్లు నమోదు చేసి ఎన్నికలలో కొందరు గెలవాలని ప్రయత్నిస్తున్నారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 11వ వార్డులో ఈ ప్రాంతానికి సంబంధం లేని వారి ఓట్లను కొందరి ఇంటి నెంబర్ల లో ఓటర్లుగా నమోదు చేశారని, దీనిపై మున్సిపల్ అధికారులకు, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తీరా ఒకరోజు ముందు తనకు ఓట్ల తొలగింపు సాధ్యం కాదని నోటీసు ఇచ్చారని అన్నారు. గత నెల రోజుల నుండి ఓట్లు తొలగించాలని తిరిగిన అధికారులు పట్టించుకోవడంలేదని, సాక్షాత్తు వేములవాడ ఎమ్మెల్యే నివాసం ఉన్న వార్డులోనే ఇలాంటి అవకతవకలు జరగడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఓట్లు తొలగించి ఎన్నికలు నిర్వహించాలని లేకపోతే ఉద్యమాలు చేపడతామని అన్నారు




## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండలంలో వివధ రాకాల వ్యాధులతో భాదపడుతున్న 21 మంది లబ్ధిదారులకు రూ. 7 లక్షల 50 వేల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో అదివారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ పంపిణి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, శ్రీ లక్ష్మి ౣ నరసింహ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, నాయకులు తర్రె లింగం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గట్ల మీనయ్య, ఎర్రం గంగ నర్సయ్య, పల్లి గంగాధర్, ఎర్రం అరవింద్, ఫుట్కాపు మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సకల ప్రజలు సుఖంగా ఉండాలని కోరుకునే వారు బ్రాహ్మణులు

**– బ్రాహ్మిన్ ఆర్గనేజేషన్ ఫర్ సోషల్ సర్వీస్**

**చీఫ్ కో ఆర్డినేటర్ బసవరాజు శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:**



సకల ప్రజలు సుఖంగా ఉండాలని కోరుకునే వారు బ్రాహ్మణులని బ్రాహ్మిన్ ఆర్గనేజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ చీఫ్ కో ఆర్డినేటర్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. వేములవాడ శంకర మఠంలో బ్రాహ్మణ సమావేశం ఆదివారం జరిగింది. ప్రతాప రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొంత మంది హేతువాదులు, రాజకీయ ముసుగులో రాజకీయ నాయకులు బ్రాహ్మణుల మీద దాడి చేస్తున్నారని, ఈ మధ్యనే బాసర దేవాలయంలో సేవలందిస్తున్న అర్చకుడి మీద రాజకీయ ముసుగులో దాడి చేశారని, మంత్రి వర్గంలో ఐటి శాఖ మంత్రిగా గౌరవ ప్రదంగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌బాబును, వారి కుటుంబ సభ్యుల వివరాలను బయడ పెడుతానని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బెదిరిస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా సమాజంలో గౌరవ ప్రదంగా బతుకుతున్న బ్రాహ్మణుల మీద దాడులను వెంటనే ఆపాలని, లేకపోతే యావత్ బ్రాహ్మణ సమాజం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, గ్రామ స్థాయిలో బ్రాహ్మణ రక్షక దళం ప్రతి దాడులు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మామిడిపల్లి వెంకటేశం, కృష్ణ మూర్తి, సంకపల్లి నాగేంద్ర శర్మ, బు డంగారి మ హేష్, నందగిరి రాజేంద్ర శర్మ, బుడంగారి మ హేష్, నందగిరి రాజేంద్ర శర్మ, చొప్పకట్ల భాను, మధు గణేష్, పురాణం సుధీర్, రాష్ట్ర బ్రాహ్మిన్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్ నాయకులు, బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్షులు ఆర్‌సి. మూర్తి, బిజెపి తెలంగాణ ధార్మిక సెల్ కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్, కో కన్వీనర్ నిరంజన్ కుమార్ దేశాయ్, బాస్ టీం సభ్యులు నంది రాజు, లక్ష్మినారాయణ, సాయిరాం, వివి. సుబ్బారావు తదితరులున్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని దేవాలయం సమీపంలో ఉన్న యాచకులకు, నిరాశ్రయులకు చలి తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి దుప్పట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి హాజరై ఈ దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పోలీసు, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, ఉద్యోగంలో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేకర్ గౌడ్, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధు మహేష్, యువ ఫౌండేషన్ ఉద్యోగులు రాజు, అరవింద్, అభ్యర్థులు మనోజ్, వినయ్, రాయ్ కుమార్, మోహన్, రాహుల్, హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, సింధూజ, సిరి చందన, చరణ్ తదితరులున్నారు.

## భీమన్నను దర్శించుకున్న జబర్దస్త్ నటుడు ఫణి

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంను హాస్య నటుడు కవులూరి వెంకట ఫణి కుమార్ అలియాస్ జబర్దస్త్ ఫణి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని పూజలు ముగించుకున్న అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పర్యవేక్షకులు జి. రాజేందర్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, జబర్దస్త్ ఫణికి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## 25వ వార్డు మార్కండేయ నగర్‌లో ముగ్గుల పోటీలు

**విజేతలకు నగదు బహుమతులు అందించిన**

**మాజీ కౌన్సిలర్ గూడూరి లక్ష్మి ౣ మధు**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**



వేములవాడ మార్కండేయ నగర్ లో మాజీ కౌన్సిలర్ గూడూరి లక్ష్మి ౣ మధు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలలో నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 60 మందికి పైగా మహిళలు, యువతులు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ పోటీలలో బి శివాని మొదటి బహుమతిగా 5 వేల నగదు గెలుచుకోగా రెండవ బహుమతి కె అక్షయ 3 వేలు, మూడవ బహుమతి ఎన్ మానస, 2 వేలు, నాలుగవ ఐదవ బహుమతులుగా రాజశ్రీ, వర్షిత వెయ్యి రూపాయల చొప్పున బహుమతులు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ నగర్ సంఘం నాయకులు 25 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. స్వామివారికి కోడె మొక్కులు, తలనీలాలు, కుంకుమార్చనలు చేసుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ నెల 28వ తేదీన మేడారం జాతర ఉన్న నేపథ్యంలో భక్తుల రద్దీ పెరిగింది. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన వార్డు సభ్యులు

**రుద్రంగి ప్రభాతవార్త:**



రుద్రంగి మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలుస్వీకరించిన మోతి రామ్ ను ఆదివారం రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వార్డు సభ్యులు తుమ్మనపెల్లి నరేంధర్, గసికంటి రాజు, మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కి శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తమ వంతు సహకరిస్తామని తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా చందుర్తిలో క్రికెట్ పోటీలు

**చందుర్తి ప్రభాతవార్త:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలో సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుండి గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పుటకు సీపీల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అదేవిధంగా ఈ నెల 14, 15వ తేదీల్లో గ్రామంలోని మహాలక్ష్మి ౣ ఆలయం వద్ద ముగ్గుల పోటీలతోపాటు షాట్ పుట్, క్యారం బోర్డు లాంటి క్రీడలు కూడా నిర్వహిస్తామని తెలిపారు,. క్రీడాకారులు గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి కృష్ణ నాయకులు మార్త సత్తయ్య, చిర్రం తిరుపతి, బత్తుల కమలాకర్, పోంచెట్టి రాకేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు



# జిల్లాలు డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై మంథని ప్రజల కోటి ఆశలు

**-మంథని పూర్వ డివిజన్‌ను ఏకం చేయాలని విజ్ఞప్తులు**
**-ఒక నియోజకవర్గం ఒక డివిజన్ గా మార్చాలి**

మంథని ప్రభాతవార్త;

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జిల్లాలు, డివిజన్ల పునర్వ్యావస్థీకరణ చేయనున్నట్లు ప్రకటించడంతో మంథని డివిజన్ ప్రజలు పూర్వ డివిజన్ గా మంథని ని మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయి. గతంలో మంథని డివిజన్ పరిధిలోకి కమాన్పూర్ నుండి మొదలుకొని మహాదేవపూర్, మహాముత్తారం వరకు మండలాలు కలిసి ఉండేవి. జిల్లాల ఏర్పాటు తర్వాత మంథని డివిజన్ నుండి మల్హర్, కాటారం ,మహాదేవపూర్, మహా ముత్తారం మండలాలు వేరయ్యాయి. ఇవి కొత్తగా ఏర్పాటు అయిన భూపాలపల్లి జిల్లా పరిధిలోకి మార్చడంతో మంథని డివిజన్ బోసి పోయింది. డివిజన్ కేంద్రమైన మంథని కి వ్యాపార వాణిజ్యాలు పూర్తిగా దూరం కావడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక విధాలుగా నష్టపోవాల్సి వచ్చింది. ముఖ్యంగా వ్యాపార వాణిజ్యాలు పూర్తిగా నిర్వీర్యమై పోయాయి. ఉమ్మడి డివిజన్ గా మంథని ఉన్న సమయంలో ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడంతో పాటు రాజకీయంగా సైతం వివిధ పార్టీలకు మంచి పట్టు ఉండేది. ప్రస్తుతం మంథని డివిజన్ రెండు జిల్లాల పరిధిలోకి వెళ్ళటంతో ఈ ప్రాంత ప్రజలు అనేక రకాలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు డివిజన్ల పునర్వ్యావస్థీకరణ చేయాలని నిర్ణయించడంతో మళ్లీ మంథని ప్రాంతం పూర్వస్థితికి చేరుకుంటుందని ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపి మంథని డివిజన్ గతంలో ఉన్న విధంగా కమాన్పూర్ నుండి మహాదేవపూర్ మహాముత్తారం పలివెల మండలాలను కలుపుకుంటూ పూర్వ స్థితిలో మంథని డివిజన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### మంథని కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలి

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మంథని కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేసి ఉమ్మడి డివిజన్ ను ఒకే గొడుగు కిందకి తీసుకువచ్చి భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలోని మరికొన్ని మండలాలను కలుపుకొని మంథని కేంద్రంగా జిల్లాలో ఏర్పాటు చేయాలని వాదన సైతం ఈ ప్రాంతంలో తెరపైకి వచ్చింది. గతంలో జిల్లాల ఏర్పాటులో భాగంగా మంథని ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని వాదన ఉన్నను ఆనాటి ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మంథని కేంద్రంగా కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. జిల్లా కేంద్రంగా మంథని ఏర్పాటు అయితే ఈ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించి మంథని ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రూ.19 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం

### కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు

రామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఏరియా సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యజమాన్యం రూ.19 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులను ఆదివారం ప్రారంభించింది. రత్నాపూర్ గ్రామ పంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుంచి జోన్1 ఆఖరి క్రలెన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది. ఇక జోన్1 నుండి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో సిమెంటు రోడ్డు పక్క నుంచి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో రాశినగర్, ఇతర ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మాయమై, చెత్తాచెదారం పేర్కొని పోయి, పందుల సైరవిహారంతో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ క్రమంలో ఎఐటియుసి, ఐఎన్‌టియుసి యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అప్పటి జీఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు. దీంతో ప్రస్తుత జీఎం సుంకర మధుసూదన్ ఆధ్వర్యంలో



సివిల్ డిజిఎం బి.రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో సూపర్వైజర్లు ఎండీ యాకూబ్ పాషా, బెల్లం శ్రీనివాస్, ఎంజిటి శ్రీనివాస్ పనులు చేయిస్తున్నారు. 350 మీటర్ల దూరం వరకు నిర్మించే ఈ డ్రైనేజ్ పనులకు రూ.19 లక్షల నిధులు కేటాయించారు. 4 నెలల లోపు ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ డ్రైనేజ్ నిర్మాణంతో రాంనగర్ ప్రాంతంలో మురికి నీరు బయటికి వెళ్ళడానికి అనేక ఇబ్బందులు తీరిపోతాయని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ3 యజమాన్యంకు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అంటున్న ఆర్యవైశ్య సంఘం నాయకుడు

### కలిసి రానున్న కుటుంబ ఉద్యమ నేపథ్యం

మంథని ప్రభాతవార్త;



మున్సిపల్ ఎన్నికల్లో మంథని నుండి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాస ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రిజర్వేషన్ అనుకూలంగా ఉండే వార్డ్ నుండి కౌన్సిలర్ గా బరిలో ఉండటానికి ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఇతనికి తెలంగాణ ఉద్యమ నేపథ్యం పరోక్షంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. ప్రభాకర్ బావమరిది గుండా నాగరాజు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఆత్మబలిదానం చేసుకున్న విషయం తెలిసిందే. నాగరాజు ఆత్మబలిదానం అనంత రం ఆ కుటుంబం నుండి ఎవరు రాజకీయంగా ముందుకు రాలేదు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో నలమాస్ ప్రభాకర్ కౌన్సిలర్ గా బరిలోకి దిగడానికి సిద్ధం కావడంతో ఉద్యమకారుల కుటుంబానికి ప్రజలు అండగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. నలమాస్ ప్రభాకర్ గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పలు విభాగాలు పని చేస్తున్నారు. మండల యూత్ అధ్యక్షులుగా ప్రయాణం మొదలుపెట్టిన అనంతరం జిల్లా యూత్ నాయకులుగా , జిల్లా ఆర్యవైశ్య సంఘం లో వివిధ పదవుల్లో చేసిన తర్వాత రాష్ట్ర మహాసభలో పొలిటికల్ కమిటీలో మెంబర్షిప్ కమిటీలో ఈసీ మెంబర్గా వివిధ పదవులలో పని చేశారు. ఆర్యవైశ్యుల కొరకు ఈ బీసీ రిజర్వేషన్ల కొరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ కొరకు గత ప్రభుత్వంలో సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో ముందుండి గద్వేల్ లో అరెస్టయి నాడు. ఓసి జేఏసీ జిల్లా అధ్యక్షునిగా ఓసి కులాల కొరకు ఆర్డిఓ , కలెక్టర్ లకు పలు సందర్భాలలో రిజర్వేషన్ విద్య ఉద్యోగాల కోసం నాయకులతో కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చారు. 1995లో టిడిపి ప్రభుత్వం కొత్తగా కార్పొరేట్ సంస్థలైన మాల్స్ అనుమతులు ఇస్తే కూడా అదే వృత్తిమీద ఆధారపడ్డ పేద వైశ్యులకు ఉపాధి కోల్పోతారని మంథని కి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందించారు. వివిధ సందర్భాలలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమాలు చేయడం తో పాటు నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సమయంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా పండ్లు పాలు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేసేవారికి అండగా నిలిచారు. శ్రీపాద రావు జయంతి , శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు మహిళలకు చీరలు మగవాళ్లకు లుంగీలు, పంపిణీ చేశారు. ఇలా వివిధ హోదాల్లో వివిధ బ్యానర్లపై సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులుగా ప్రస్తుతం పని చేస్తున్న ప్రభాకర్ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలంగా ఉన్న స్థానం నుండి కౌన్సిలర్ గా పోటీ చేయడానికి తగిన ఏర్పాట్లు చేసుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో పోటీకి సిద్ధపడుతున్నట్లు ఆయన తెలిపారు. రిజర్వేషన్లు అనుకూలంగా తనకు రానీ పక్షంలో తన కూతురిని ఎన్నికల బరిలో దింపడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

# మంథని వార్త



## శబరిమలకు తరలిన అయ్యప్ప దీక్షాపరులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని అయ్యప్ప దీక్షాపరులు మాల విరమణకు ఆదివారం శబరి మల బయలుదేరారు. మంథని అయ్యప్ప స్వామి ఆలయంలో భద్రయ్య గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప దీక్షాపరులకు ఇరుముడి కట్టారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులు అయ్యప్ప నామస్మరణతో శబరి బాట పట్టారు. శబరికి బయలు దేరి వెళ్లిన వారిలో అయ్యప్ప దీక్షాపరులు ఇల్లందుల అశోక్ గురు స్వామి, తిరుపతి స్వామి, ఎన్‌రెడ్డి సత్యనారాయణ స్వామి, బసువోజు శ్రీనివాస్ స్వామి, శశిధర్ స్వామి, రాజేందర్ స్మామి ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు సహాయం

రామగిరి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండలంలోని బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆదివారం సహాయం అందజేశారు. నాగారం గ్రామ పంచాయతీ లింగాలకు చెందిన గుర్రం రమేష్ గౌడ్ కాన్సర్‌తో బాధ పడుతుండగా అతన్ని పరామర్శించి, 25 కిలోల బియఅయ్యం, నిత్యవసర సరుకులు, రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిది ఓల్డ్ అంబేద్కర్ కాలనీకి చెందిన చిప్పకుర్తి పోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, సాగి ఉపేందర్ రావు, మల్యాల కుమార్, పొట్ల సతీష్, చొప్పరి శ్రీనివాస్, తాళ్ల కనకయ్య, కొంపెల్లి తిరుపతి, తూముల వెంకటేష్, కాంపెల్లి శశి, చిప్పకుర్తి శివలింగం, హర్షవర్ధన్, ఇరుగురాల రమేష్, లక్ష్మన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన వాసవి కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలని మంత్రిని వారు కోరగా, సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు సంబంధిత అధికారులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఈ సందర్భంగా ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గౌరిశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో వడ్డే ఓబన్న మరువలేనిది

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో వడ్డే ఓబన్న చేసిన పోరాటం మరువలేనిదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. ఆదివారం ఒడ్డె ఓబన్న 219 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ దేశ ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేత, అధికార ప్రతినిధి డాక్టర్ కంకటి శ్రీనివాస్ మొద్దులెన వారు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభకు తరలి వెళ్లిన ఓసిలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వరంగల్ లో నిర్వహించిన ఓసి ల సింహగర్జన బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలివెల్లారు. జగిత్యాల జిల్లనలుమూలల నుండి ఓసి లు బస్సులు, కార్లు తదితరు వాహనాలను స్వంతంగా సమాకూర్చుకుని పెద్ద ఎత్తున వెళ్లారు. ఓసి జేఏసీ నేతలు ఎన్నం కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న, అయిల్నేని సాగర్ రావు, సిరిసిల్ల రాజేందర్ శర్మ, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మోతె ఉమాపతి శర్మ, గడ్డం భాస్కర్ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, బండారి చంద్రశేఖర్, నారాయణ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కొండల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు తరలివెల్లారు.

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

చందుర్తి ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాల ఎగరేత పేరుతో నిషేధిత చైనా మాంజా నైలాన్ దారంతో తయారైన మంజా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే చైనా మాంజా వాడకం వల్ల ప్రజల ప్రాణాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు, ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులకు గొంతు కోత గాయాలు, చిన్నారులకు ప్రాణాపాయం, పక్షులు తీవ్రంగా గాయపడటం, మృతి చెందడం వంటి ఘటనలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చైనా మాంజాపై పూర్తి నిషేధం విధించిందని గుర్తు చేశారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ చేసినా రవాణా చేసిన సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని రమేష్ స్పష్టం చేశారు.

## రైతులకు సాగునీరు అందించాలి

చందుర్తి ప్రభాతవార్త

యాసంగి వరి నాట్లు పూర్తి కావస్తున్న తరుణంలో రైతులకు ప్రభుత్వం సాగునీటిని అందివ్వాలని, ప్రధాన రిజర్వాయర్లలో నీళ్లు గణనీయంగా తగ్గడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని సకాలంలో గోదావరి జలాల ను విడుదల చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలోని నర్సింగాపూర్, జోగాపూర్, బండపల్లి, చందుర్తి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు గోదావరి జలాలతో నింపి మండల రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొమ్మనపల్లి రాజశేఖర్, బండి శ్రవణ్ కుమార్, మరాటి భూపతి, బండి దేవరాజు, దొబ్బల ప్రవీణ్, పెద్ది గారి మహేష్, దొబ్బల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో ఈ నెల 13న ముగ్గుల పోటీలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 13 న ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్ లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శేషప్ప కల వేదిక ముందు నిర్వహించే ఇట్టి పోటీల్లో గెలుపొందిన మొదటి నలుగురికి బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రకటనలో వారు పేర్కొన్నారు. అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందించడం జరుగుతుందని, ఇట్టి పోటీల్లో పాల్గొనేవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు సూచించారు. తమ పేర్లను నమోదు చేసుకోవాలనుకునేవారు నేరుగా దేవస్థానానికి వచ్చి దేవస్థానం సిబ్బంది అయినా పాలెపు గణేష్ (సెల్ 9948982577) లేదా పెండ్యాల గణేష్ ( సెల్ 9948457581) లను సంప్రదించాలని వారు సూచించారు. మహిళలు, యువతులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ధర్మపురిలో రంగవల్లి పోటీలు

ధర్మపురి, ప్రభాతవార్త:



విశ్వహిందూ పరిషత్ మాతృమండలి ధర్మపురి శాఖ ఆధ్వర్యంలో స్థానిక న్యూ టీటీడీ కళ్యాణమండపంలో ఆదివారం రంగవల్లి పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి రంగవల్లి పోటీలో 48 మంది మహిళలు, యువతులు, చిన్నారులు పాల్గొని వివిధ రంగులను ఉపయోగిస్తూ, అందంగా ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, హిందూ పండగలను వైభవంగా జరుపుకోవాలని, ఆచారాలను పాటించాలని సూచించారు. ఇట్టి పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా భోగ శివప్రసాద్ , స్తంభంకాడి మమతలు వ్యవహరించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు మామిడి స్వాతి హాజరైన ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు కస్తూరి రాజన్న , తంగి మంజుల, జయప్రద, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ జక్కు పద్మ, స్థానిక నాయకులు వెలగందుల బుచ్చన్న, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె ( ఐజెయూ) కార్యవర్గాన్ని సన్మానించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా బాధ్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులం దరికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, పట్టణ అధ్యక్షులు కొలగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్ లు శుభాకాంక్షలు తెలిపి కండువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్, వాసం రఘు కుమార్, కట్కూరి సంతోష్, ఎండి సాబీర్ అలీ లు పాల్గొన్నారు.

## దేవస్థాన డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నారెడ్ల శ్రీనివాసరావును సన్మానించిన మంత్రి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని సుందిళ్ల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సెంటినరీ కాలనీకి చెందిన ఆర్జీ 3 ఐఎన్టియుసి బ్రాంచ్ కార్యదర్శి, పురిగిరి క్షత్రియ పెరిక రాష్ట్ర సహాయ కార్యదర్శి నారెడ్ల శ్రీనివాసరావును ఆదివారం సుందిళ్ల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, నిత్య పూజల పటిష్టతకు కృషి చేస్తానని తెలియజేసి. తన నియమకానికి సహకరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌కి, మాజీ జెడ్పిటిసి ఎల్లె రామ్మూర్తికి, ఆర్జీ 3 ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ధర్మపురి వార్త

## విశ్వబ్రాహ్మణ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన విశ్వబ్రాహ్మణ సర్పంచులు, వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని గాయత్రి మాత సంఘ భవనంలో పట్టణ అధ్యక్షులు పోలుకల రాజు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ గా కాశ అంజలి గంగాధర్, రంగధాముని పల్లి వార్డు సభ్యులు వేములవాడ లాస్య శ్రీనివాస్, లత్తునూరు వార్డు సభ్యులు బోనాల రాజేంద్రప్రసాద్ లు గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందగా వారితోపాటు గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురజల బుచ్చిరెడ్డి లను విశ్వకర్మ చిత్రపటాలను అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ విశ్వకర్మ, గాయత్రి మాత ఆశీర్వాదాలతో గ్రామపంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేలా విశ్వకర్మ వేన్నంటి ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు భలభద్రుల కిషన్, పట్టణ అధ్యక్షులు పోలుకల రాజగణేష్, ప్రధాన కార్యదర్శి దేవకొండ కర్ణాకర్, మాజీ అధ్యక్షుడు శ్రీకోటి భూమయ్య, ఎదులాపురం బాస్కరాచారి, మండలోజు శ్రీనివాస్, నరసింహచారి , చింతల సత్యం, తుమ్మనపెల్లి వెంకటస్వామి, ఇందురి నిరంజన్, ఎదులాపురం మల్లేశం సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఓసి జేఏసికి తరలిన రెడ్డి సంఘం సభ్యులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రిజర్వేషన్ల మూలంగా అన్ని రంగాలకు దూరమైపోతున్నామని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల రాజకీయరంగంలో వివక్షతను ఎదుర్కొంటున్నామని అన్ని రంగాలలో మేమెంతో మాకంత వాటా కావాలని కోరుతూ వరంగల్ లో నిర్వహిస్తున్న ఓసి జేఏసీ సింహ గర్జన సభ కు గొల్లపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యం లో రెడ్డి సంఘం సభ్యులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కు లింగ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్రస్థాయిలలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయటంతో పాటు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని అగ్రవర్ణ పేదలకు ఇచ్చే ఈ డబ్ల్యూ ఎస్ ధ్రువపత్రాల ఆదాయ పరిమితిని 10 లక్షల పెంచుతూ ఐదు సంవత్సరాల కాల పరిమితితో కూడిన ధ్రువ పత్రం అందజేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా పొందే 10 శాతం ఉద్యోగాలలో బ్యాక్లాగ్ పోస్టులను ఆర్థికంగా వెనుకబడిన ఓసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్యా, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల లో మేమెంతో మాకంత ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ ఎంట్రెన్స్ లో 90 శాతం ఉన్న అర్హత మార్కులను 70 శాతం తగ్గించాలని ఎస్సీ, ఎస్టీ ,బీసీ కులాలకు క్రిమిలేయ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఓసి జేఏసీ కి తరలిన వారిలో ముస్కు కర్ణాకర్ రెడ్డి, కనుకుట్ల లింగారెడ్డి, మ్యాకల లింగారెడ్డి, ఎనుగు శ్రీనివాస్ రెడ్డి, నల్ల వెంకట రెడ్డి ,అనంతరెడ్డి, అభిషేక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**-15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రతి వార్డుకు నిధులు**

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నేర్పుతానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఒకటో వార్డు నాలుగో వార్డ్ ఏడో వార్డు పదో వార్డులలో 15 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ఆయన మాట్లాడారు చొప్పదండిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు అభివృద్ధికి వెనకాడ బోనాన్ని అన్నారు ప్రతి వార్డుకు నిధులను కేటాయించి సంపూర్ణ అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వము చొప్పదండి పట్టణాన్ని నిరక్ష్యం చేసిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు నిరుపేదలకు సన్నబియ్యంతో కడుపునిండా తిండి పెడుతున్న ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలే మళ్లీ మున్సిపల్ ఎన్నికలలో ఫలితాలను ఇస్తాయని అన్నారు మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేస్తుందని పేర్కొన్నారు పేదలకు రేషన్ కార్డులను అందజేసిన గంట కూడా కాంగ్రెస్కే



దక్కుతుందన్నారు అనంతరం కళ్యాణ లక్షి ్మ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు మేనేజర్ ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందువైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ నాయకులు పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్రెడ్డి మావురం రాములు కడారి శంకర్ కూనమల్ల రాజశేఖర్ మహిళా నాయకురాలు గుంటి స్వరూప పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సాగునీటి విషయంలో రాజీ పడేదే లేదు

**-చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సాగునీటి విషయంలో రాజీ పడేదే లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. చొప్పదండి నియోజకవర్గం రెవెల్లి ప్రాంతం నుండి పెద్దపల్లి నియోజకవర్గం పెద్దాపూర్ చెరువులోకి వచ్చే కాకతీయ కాలువ రూ.25 లక్షల నిధులతో చేపట్టే మరమ్మతు పనులను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చే ఎస్కేప్ కెనాల్ అయిన డి 86 కాకతీయ కెనాల్ ఆదివారం రోజున కుంగిపోవడంతో హుటాహుటిన సంబంధిత అధికారులతో కలిసి చేరుకొని కుంగిన కాలువను పరిశీలించి వెంటనే మరమ్మతులకు తగు చర్యలను తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఒక్క రైతు కూడా సాగునీరు విషయంలో ఇబ్బంది పడకూడదని, ముందస్తుగా కాకతీయ కాలువలను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తున్నామని తెలిపారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని, నియోజకవర్గంలో రైతన్నలకు ఎలాంటి వడ్ల కోతలు లేకుండా చేసిన ఘనత మాదే అని అన్నారు. గత ప్రభుత్వం సాగునీటి విషయంలో విఫలం అయ్యారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రైతు సమస్యలపై సాగునీటి విషయంలో విశ్రాంతి లేకుండా పని చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతు పండిరచిన పంటలో కోతలు విధించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ డిఈ, ఎస్ఈ, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# గిరిజనుల అభివృద్ధియే ప్రభుత్వం లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;





గిరిజనుల అభివృద్ధియే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండలంలోని భూక్యా రెడ్డి తండా గ్రామంలో నిర్వహించిన నూతన పాలకవర్గం ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..గ్రామస్తులు ప్రభుత్వ విప్ కు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం సేవాలాల్ మహరాజ్ ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.నూతన సర్పంచ్ పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని,గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.ప్రజల మనస్సు గెలుచుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తండాల అభివృద్ధికి కృషి చేస్తుందని,ఇటీవల రూ.కోటి నిధులను సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశామని తెలిపారు.రానున్న రోజుల్లో కోనరావుపేట మండలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు నరేష్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఉప సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చేపూరి గంగాధర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మారెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు అజీమ్, నాగరాజు, మల్లారెడ్డి,గిరిజన నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్‌లోని గోదావరిఖనికి ఆదివారం వచ్చిన డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్కను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ్ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసిడిరగ్ల పంపిణీ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కార్పొరేషన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసిడిరగ్లు, సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమలు, ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్‌తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గోదావరిఖనిలోని హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేసి, స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**-అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**

**-అధికారులు ప్రతిరోజు పనులను పరిశీలించాలి**

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 25, 26, 11, వ వార్డులకు సంబంధించి జగిత్యాల పట్టణ ఎల్ ఎల్ గార్డెన్ నుండి ధన్వంతరి ఆలయం వరకు యు డి ఎఫ్ ఐ సి ఒక కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉంది అన్నారు ప్రజల మద్దతు ఉన్నంత కాలం జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ ల దగ్గర నిర్మాణాలు చేపట్టారాదు..అలాంటి నిర్మాణాలకు నా మద్దతు ఉండదు అన్నారు చట్ట వ్యతిరేక అనుమతులు ఇచ్చిన కమిషనర్ లు మున్సిపల్ అధికారి జైలుకు వెళ్లిన ఘటనలు ఉన్నాయి.భూమి ప్లాట్ యజమానులు డ్రైనేజీ కి స్థలం విడిచి ప్లాట్ లు పెట్టాలి అన్నారు అసత్య ప్రచారాలు చేసే వారి పట్ల అప్రమత్తం గా ఉండాలి.జగిత్యాల పట్టణంలో అభివృద్ధి నిరోధకులు ఒక కూటమిగా ఏర్పడి సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారు సరికాదు అన్నారుముఖ్యమంత్రి , జిల్లా మంత్రి సహకారం తో జగిత్యాల అభివృద్ధి కి అత్యధిక నిధులు తీసుకువస్తా అన్నారు.కాంగ్రెస్ పార్టీ నీ తాను బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రజల మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష ్మణ్ మాజీ కౌన్సిలర్ లు ఆరుముల్ల నర్సమ్మ , షకీల్,కప్పల శ్రీకాంత్,పిట్ట ధర్మరాజు నాయకులు అరుముల్ల పవన్ చిక్కుల భూమయ్య, వార్డు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



**కోరుట్ల, ప్రభాతవార్త:**
కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే దిశగా కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు సూచనతో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యం లో ఆదివారం కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో కలిసి 33 వార్డుల కలిసి సుమారు 200 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎవరికి టికెట్ వచ్చిన సమన్వయంతో ఏకతాటిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా రాబోయే రోజుల్లో తప్పకుండా ఏదో ఒక అవకాశం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్ గ్రామం లో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ బారాజు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సుంకే రవిందర్, ఎమ్మార్వో అంబటి రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వెలిచాల తీర్మల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభ్యాస దీపికలు

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించి అభ్యాస దీపికలను అందజేశారు. మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఒకవైపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూనే మరోవైపు లాంగ్వేజ్ అభ్యాస దీపికలను కూడా అందిస్తున్నారు. 2021 విద్యా సంవత్సరం నుంచి ఆప్షనల్స్ సబ్జెక్టులు గణితము, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం అభ్యాస దీపికలను అందజేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం లాంగ్వేజ్ సబ్జెక్టులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అభ్యాస దీపికలను కూడా పంపిణీ చేశారు. ఎస్ సి ఆర్ టి రూపొందించగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగము ముద్రించి ఆయా జిల్లాలకు సరఫరా చేయగా అక్కడి నుండి మండలాలకు అందజేశారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ 170 ఉన్నాయి. వీటిల్లో 3,539 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు. వీరందరికీ లాంగ్వేజ్ అభ్యాస దీపికలను అందజేస్తున్నారు. ఈ అభ్యాస దీపికలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు వార్షిక పరీక్షలు మంచిగా రాసి మెరుగైన ఫలితాలను సాధించాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

## భూపాలపట్నంలో ముగ్గుల పోటీలు



**చొప్పదండి ప్రభాతవార్త,**
మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ మేరకు కొరమండల్ ఆధ్వర్యంలో లో సర్పంచ్ మామిడాల సంజీవ్ అధ్యక్షతన లో ముగ్గుల పోటీ నిర్వహించారు ఇందులో 55 మంది మహిళలు పాల్గొనగలరు మొదటి బహుమతి చింతల సమత.. రెండవ బహుమతి మాచర్ల మమత.. మూడవ బహుమతి పడమరం లావణ్య పార్టీస్పెట్ చేసిన ప్రతి ఒక్కరికి బహుమతులు అంద చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మడిపల్లి సంజీవ్ ఉపసర్పంచ్ మునిగాల నరేష్.. మాజీ వైస్ ఎంపీపీ మునిగాల చందు గౌడ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**
రాబోవు మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరేయాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో మున్సిపల్ ఎన్నికల సన్నహాక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు లు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోబోతున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో బీజేపీ ఓటు బ్యాంకు పెరగడం శుభ పరిణామం అన్నారు. గతంలో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. వార్డుల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించుకోవడానికి సాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడ్డ విద్యుత్ స్తంభం ; తప్పిన పెను ప్రమాదం

**మల్యాల/ ప్రభాతవార్త**



మల్యాల మండలం కేంద్రం బస్టాండ్ నుండి పెద్దమ్మ గుడి వెళ్లేదారిలో ఆదివారం సాయంత్రం ఓ వ్యాన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న సంఘటన లో విద్యుత్ స్తంభం రోడ్డుకు అడ్డంగా పడిపోయింది, విద్యుత్ స్తంభం తో పాటు వైర్లు రోడ్డుకు అడ్డంగా పడిపోగా, అదృష్టవశాత్తు ఆ సమయంలో జనం, వాహనాల రాకపోకలు లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది, ఈ సంఘటనతో స్థానికులు వెంటనే అప్రమత్తమై విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు,

## ఎస్సీ సెల్ చైర్మన్ ని సన్మానించిన నాయకులు



**రామడుగు ప్రభాతవార్త,**
మానకొండూర్ శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి మాజీ సర్పంచ్ కోల రమేష్, తడగొండ హనుమంతు, నేరల మహేష్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తడగొండ హనుమంతు,శనిగరం సామి, గాద మాణిక్యం, చంటి వెంకటేశం, బొమ్మరవేణి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన శిక్షణ శిబిరం



**చొప్పదండి ప్రభాతవార్త,**
మండల పరిధిలోని చారి గుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన భారత స్కౌట్ గైడ్స్ శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు చొప్పదండి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చాకుంటలో నిర్వహించారు ఈ క్యాంపులో కరీంనగర్ జిల్లా చింతకుంట ఉన్నత పాఠశాల నుండి 8 మంది; రుద్రారం ఉన్నత పాఠశాల నుండి 6 గురు; పారమిత ఉన్నత పాఠశాల నుండి 10 మంది ఖమ్మం జిల్లా నుండి 6 గురు స్కౌట్ లు పాల్గొన్నారు.ఈ క్యాంపును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలకోట తిరుమల్ ప్రారంభించారు.మండల విద్యాధికారి మోహన్ ముఖ్య అతిథిగా హాజరై "నేటి విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతో అవసరమని" వివరించారు.జిల్లా కార్యదర్శి కంకణాల రాంరెడ్డి మాట్లాడుతూ,"ఈ మూడు రోజుల క్యాంపులో విద్యార్థులను స్కౌటింగ్ అంశాలైన యూనిఫాం,ఫుట్ డ్రిల్, ప్రథమ చికిత్స, ఎస్టిమేషన్, మ్యాపింగ్,పయనీరింగ్, మొదలైన వాటిపై పరీక్షించడం జరుగుతుందని తెలిపారు, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు రాజ్యపురస్కార్ కు అర్హత సాధిస్తారని" తెలియజేశారు.వి వెంకటస్వామి,ఎఎల్టీ, కొత్తగూడెం లీడర్ ఆఫ్ ద క్యాంపుగా,ఎం అశోక్,సింగరేణి , డి కుమార్,సింగరేణి పరీక్షకులుగా వ్యవహరించారు.ఈ మూడు రోజుల టెస్టింగ్ క్యాంపును జిల్లా కార్యదర్శి రాంరెడ్డి గారితో పాటు జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ అడిగొప్పుల సదయ్య ,జిల్లా ట్రెజరర్ శ్రావణ్ కుమార్ సమన్వయం చేశారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అన్ని పరీక్షాంశాలను పూర్తి చేశారు

## 10 వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**చొప్పదండి ప్రభాతవార్త,**
చొప్పదండి పట్టణంలోని పదో వార్డులో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు సీసీ రోడ్ డ్రైనేజీలకు శిలాఫలకం వేశారు ఈ సందర్భంగా చొప్పదండి10వార్డ్ ఇన్చార్జి సంబోజి సునీల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలిచి పది సంవత్సరాలు గడుస్తున్నా ఎమ్మెల్యేలు మారారు కానీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు కొత్తగా ఏర్పడి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు తట్టెడు మట్టి ఎత్తి తీసినది లేదన్నారు గత రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాగానే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితోనే చొప్పదండి అభివృద్ధి బాటలు వేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బయ్యారంలో బెల్ట్‌షాపులు, గుడుంబా అమ్మకాల జోరు

## -గుడుంబాకు బానిసవుతున్న యువత

బయ్యారం, జనవరి 11, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులు, గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండలవ్యాప్తంగా విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు వెలసి పేద ప్రజలకు మద్యంను ఎం.ఆర్.పి ధర కంటే ఎక్కువకు విక్రయిస్తూ ప్రజల జేబుకు చిల్లు వేస్తున్నారు. మండలంలోని మూడు ప్రధాన వైన్స్ దుకాణాల నుండి ప్రైవేట్ వాహనాలలో మద్యం గ్రామాలకు సరఫరా అవుతుందని బెల్ట్ షాపుల్లో మద్యం అధిక ధరలకు విక్రయాలు సాగుతున్నట్లు మందుబాబులో ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం



దెబ్బతినడానికి బెల్ట్‌షాపులు కారణం అవుతున్నాయని తక్షణమే వాటిని ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలవ్యాప్తంగా గ్రామాల్లో గుడుంబా తయారిదారులు కిక్కికోసం మత్తు పానియాలు కలిపి పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. మద్యం సేవించి అనారోగ్యం పాలైన అనేక మంది మరణిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. బయ్యారం మండలంలోని గ్రామ, వీదులలో వెలసిని బెల్ట్ దుకాణాలను ఎత్తివేయాలని, గుడుంబా రహిత గ్రామాలన తయారు చేయాలని ప్రజలు అబ్కారిశాఖను కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో బెల్ట్ షాపులు, గుడుంబా దుకాణాలు నడుపడం వలన యువత గుడుంబా మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే అబ్కారిశాఖ అధికారులు బెల్ట్‌షాపులు, గుడుంబా అమ్మకందారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

బయ్యారం, జనవరి 11, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్ కింద సిసి రోడ్డు పనులకు రూ10లక్షల 80వేలు మంజూరు అయినట్లు కొత్తపేట-గంధంపల్లి సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ తెలిపారు. ఆదివారం గ్రామంలోని సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు స్వరూప, సాయికృష్ణ, వట్టం పటేల్, వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బయ్యారంలో బిటి రహదారి మరమ్మత్తులపై హర్షం

బయ్యారం, జనవరి 11, ప్రభాతవార్త:



గత రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో నిధుల కొరతతో రోడ్లు మరామత్తులకు నోచుకోలేదు. పెద్దపెద్ద గుంతలతో ప్రయాణానికి ఇబ్బందులు పడడంతో పలువురు ప్రమాదాలకు గురైయ్యారు. కొత్త సర్పంచ్‌గా గుగులోతు శాంతికిషన్‌నాయక్ బాధ్యతలు చేపట్టడంతో గ్రామంలోని గుంతలు పడిన రామాలయం రోడ్డు, ఇతర బీటి రోడ్లకు మరామత్తులు చేశారు. ఈ నేపథ్యంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతి ప్రత్యేక చొరవతో రోడ్లు మరామత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవడంతో గ్రామపంచాయతీ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

------

## భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవం

గార్ల, జనవరి 11, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో లక్ష్మినారాయణ స్వామి, గోదాదేవి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవంలో భాగంగా ప్రతి ఏటా ఆనవాయితీగా ఆదివారం స్వామివారి అమ్మవార్లకు వంశపారపర్య అర్చకులు కాండూరి లక్ష్మినారాయణ చార్యులు వేదమంత్రాల ఉచ్చరణతో పంచామృతాలతో అభిషేకం జరిపించి పట్టువస్త్రాల సమర్పించి గజమాలలతో వైభవంగా అలంకరించారు. భూ, నీల, సమేత శ్రీలక్ష్మినారాయణ స్వామికి భక్తులు ఇరుకుల్ల సాయి మనోజ్ మనోజ్‌కుమార్-హర్ష దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కుడారై మహోత్సవంలో కూర్చున్నారు. అర్చకులు వేదమంత్రోత్సరణాలు, సన్నాయి మేళ తాలల నడుమ స్వామి వారికి, అమ్మవారికి లక్ష్మి సహస్రనామ, లక్ష్మి అష్టోత్తర, గోదా అష్టోత్తర, శతనామార్చనాలు చేసి శ్రీకారంలో గంగాలములు ఉంచారు. అనంతరం దివ్య పాయసాన్ని భక్తులు గోవింద నామస్మరణలచే భక్తిగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి

చిన్నగూడూరు, జనవరి 11, ప్రభాతవార్త:



మండలకేంద్రం నుండి పగిడిపల్లి, గుండుంరాజుపల్లికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారిందని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దుండి మురళి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రం నుండి పగిడిపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిచెట్లు అధికంగా మొలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధసిరి వెంకన్న, దుండి మల్లయ్య, వీరన్న, యాదగిరి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చే రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపనలు

మంథని ప్రభాతవార్త;

మంథని మున్సిపల్ పరిధిలో నేడు సోమవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా దాదాపు రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ.4. 50 కోట్లతో నిర్మించ బోతున్న ఆర్ అండ్ బి అతిథి గృహా నికి శంకుస్థాపన చేయనున్నారు అదేవిధంగా కూచిరాజుపల్లి స్కూల్ వద్ద రూ. 60 లక్షలతో నిర్మించబోతున్న మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేస్తారు.రూ.10 లక్షలతో నిర్మించబోతున్న కూచిరాజుపల్లి బస్టాండ్ శంకుస్థాపన, రూ. 10 లక్షలతో నిర్మించబోతున్న శ్రీరామ్ నగర్ బస్టాండ్ శంకుస్థాపన చేస్తారు.రూ. 30 లక్షలతో నిర్మించబోతున్న ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంథని లోని బోయినపేట నుండి గంగపురి వరకు రూ.9. 30 కోట్ల తో నిర్మించబోతున్న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. పెద్దపల్లి రోడ్డు వద్ద నూతన కమ్యూనిటి హాల్ వద్ద రూ.20 లక్షలతో నిర్మించబోతున్న గంగాపురిలోని గౌతమి మేషన్ సంఘం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఒడేడు రోడ్డు గంగాపురి వద్ద రూ. 10 లక్షలతో నిర్మించబోతున్న బస్ స్టాండ్ కు భూమి పూజ చేయనున్నారు,

## ఓపెన్ జిమ్ అధ్యక్షునిగా వేణు

మంథని ప్రభాతవార్త;



మంథని పట్టణంలోని ఓపెన్ జిమ్ నూతన అధ్యక్షులుగా మంథని వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి మాచిడి సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి రావికంటి భాస్కర్,ఉపాధ్యక్షుడు కొండ్ర వెంకటరమకార్యదర్శులు గా గరిమెళ్ళ సత్యనారాయణ రెడ్డి, కటికేనపల్లి రవీందర్, మారం సత్యనారాయణ రెడ్డి, ప్రచార కార్యదర్శి గా మాచిడి కృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొమురోజు శ్రీనివాస్, కూర కోటేష్, లోకే రాజ్ పవన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

యూత్ కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జ్ రోషిని జస్వాల్

మంథని ప్రభాతవార్త;



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపించే విధంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జస్వార్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని అదేవిధంగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసే ప్రతి కార్యక్రమాన్ని విత్ ఐవైసీ ఆప్లో అప్లోడ్ చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి వెంకటేష్ , ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు రాజ్ కుమార్ , వినీత్ అవినాష్ ,గడ్డం క్రాంతి , చిటూరి మహేష్ ,జాటోత్ వంశీ నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇ.ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డే ఓబన్నయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు ఎం. సంజయ్ కుమార్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, బి. సి వెల్ఫేర్ అధికారిణి జి. సునీత, వడ్డెర సగం జిల్లా అధ్యక్షులు వడ్డెర సగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తరలి వెళ్లిన ఓసిలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వరంగల్ లో నిర్వహించిన ఓసి ల సింహాగర్జన బహిరంగ సభకు ఆదివారం. జగిత్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలివెల్లారుజగిత్యాల జిల్లనలుమూలల నుండి ఓసి లు బస్సులు, కార్లు తదితరు వాహనాలను స్వంతంగా సమాకూర్చుకుని పెద్ద ఎత్తున వెళ్లారు.ఓసి జేఏసీ నేతలు ఎన్నం కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న, అయిల్నేని సాగర్ రావు,సిరిసిల్ల రాజేందర్ శర్మ, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,మోతే ఉమాపతి శర్మ, గడ్డం భాస్కర్ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, బండారి చంద్రశేఖర్, నారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, కొండల్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు తరలివెల్లారు..

## ఓడేడులో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి 37వ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అతని సోదరుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డు సభ్యులు పూదరి మహేందర్, నరెడ్ల రమేష్, దాసరి దామోదర్, మహ్మద్ ఖాజా, రత్న రాజేశ్వరీ, ఎల్లయ్య, గ్రామస్తులున్నారు.

## విజ్ఞాన విహార యాత్రకు బేగంపేట ప్రభుత్వపాఠశాల విద్యార్థులు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విజ్ఞాన విహారయాత్రకు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. రామోజీ ఫిలిం సిటీని, హైదరాబాదులోని కొన్ని స్థలాలను సందర్శించారు. హైదరాబాదులోని బిర్లా మందిర్, బిర్లా సైన్స్ మ్యూజియం, ఎన్టీఆర్ స్టాచు, అంబేద్కర్ స్టాచు, జంతు ప్రదర్శనశాలను సందర్శించారు. బిర్లా సైన్స్ మ్యూజియంలోని చాలా రకాల ఉపకరణాలను నిత్యం పాఠ్యాంశాలోని ఉన్నటువంటి అంశాలను కృత్యదానంగా పరిశీలించడం జరిగింది. అలాగే రామోజీ ఫిలిం సిటీని కూడా సందర్శించి చాలా మంచి అనుభూతిని పొందడం జరిగింది. విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు మల్కా రామ్ కిషన్ రావు, శ్రీనివాస్, శ్రీదేవి ,గీతాదేవి, రాజ కొమురయ్య పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## బిజెపి గెలుపనకు సైనికుల్లా పని చేయాలి

**బిజెపి జిల్లా ఇన్‌చార్జ్ నాగపురి రాజమోళి గౌడ్, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డిబీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపనకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బిజెపి జిల్లా ఇన్‌చార్జ్ నాగపురి రాజమోళి గౌడ్, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన వారు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి మెజారిటీ సీట్లు సాధించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించి ఓటర్ల మెప్పు పొందాలని సూచించారు. దేశం కోసం నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రణాళిక బద్ధంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తే విజయం తథ్యం అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమల్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, సౌదరి మహేందర్, కాసగోని నిర్మల, నల్ల మనోహర్ రెడ్డి, శివంగారి సతీష్, వెంకట క్రిష్ణ, బెజ్జంకి దిలీప్, జీవన్ ప్రకాష్ రెడ్డి, మంతెన కృష్ణ, క్రాంతి ఠాకూర్, గుడికందుల సాయికృష్ణ, జాపతి రాజేష్, పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపల్ కార్యకర్తలు, ఆశావాహులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.19 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం

రామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఏరియా సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యజమాన్యం రూ.19 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులను ఆదివారం ప్రారంభించింది. రత్నాపూర్ గ్రామ పంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుంచి జోన్1 ఆఖరి డ్రైన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది. ఇక జోన్1 నుండి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో సిమెంటు రోడ్డు పక్క నుంచి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో రాశినగర్, ఇతర ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మాయమై, చెత్తాచెదారం పేర్కొని పోయి, పందుల సైరవిహారంతో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ క్రమంలో ఎఐటియుసి, ఐఎన్‌టియుసి యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అప్పటి జిఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ 3 యజమాన్యంకు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మచ్చాపూర్ గ్రామపంచాయతీ నూతన పాలకమండలి సర్పంచ్ "బోడకుంట్ల మానస ప్రకాష్"ఆధ్వర్యంలో రంగవల్లిలా పోటీ:

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుకొండ మండలంలో ప్రప్రదమంగా ఆదివారం బాలి కళకు మహిళలకు ముగ్గుల (రంగవల్లి) పోటీ జిల్లా పరిషత్ హై స్కూల్ మచ్చాపూర్ లో నిర్వహించడం జరిగింది .ఈ పోటీలలో గ్రామ బాలికలు, మహిళలు దాదాపు 51 మంది పాల్గొన్నారు .ఈ 51 మంది మహిళలు పాఠశాల ప్రాంగణాన్ని అంతా రంగవల్లులతో కలకలలాడించారు. ఇది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి మహిళా మణుల పండుగ అని చెప్పవచ్చు .ఈ రంగవల్లులను సంక్రాంతి పండుగకు సంబంధించిన ఆనవాళ్లు ఉట్టిపడే విధంగా వివిధ రంగులతో, వివిధ సంస్కృతులతో మన ప్రాంతీయ, రాష్ట్రీయ, దేశీయ నాగరికతలకు అనుసంధానం చేశారు .ఈ సంక్రాంతి పర్వదినం గొబ్బెమ్మల, గోమాతల యొక్క రూపాలు,



పూర్ణ కుంభాల ఆకృతులు, సంస్కృతి సాంప్రదాయాల ఉట్టిపడే విధంగా ముగ్గులు పరిచారు .ఈ కళాఖండాలు చాలా ఆకర్షణీయంగా భారతీయ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఆగుపడి అందరిని ఆనందచకితులను చేశాయి .ఈ రంగవల్లి కార్యక్రమములో బాలికలు ,పెద్దలు దాదాపు రెండు మూడు గంటల పాటు శ్రమకూర్చి మనసును కేంద్రీకరించి, మన కలలను గుర్తు తెచ్చుకొని, చక్కని రూపాలను వివిధ రంగులతో ఆకర్షనీయంగా పరిచారు. ఈ దృశ్యాలు చూపరులకు చాలా ఆకర్షణీయంగా ఆనందదాయకంగా కనిపించాయి. వారు చాలా సంతోషపడ్డారు . సర్పంచి మానస ఆడపిల్లల పైన మహిళల పైన వారికి ఉన్నటువంటి మక్కువ , గౌరవము వల్ల ఈ ప్రోగ్రామును ఏర్పాటు చేసి ఇందులో ఎక్కువమంది పాల్గొనడానికి గ్రామములోని పిల్లలతో మహిళలతో సంప్రదించి వారందరూ ఈ కాంపిటేషన్ లో పాల్గొనే విధంగా చూశారు. గ్రామ పెద్దలు బోడకుంట్ల ప్రకాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పండుగ ఎలక్షన్స్ అయిన వెంటనే వచ్చాయి అందువల్ల ఈ పండుగను మామూలుగా నిర్వహిస్తున్నాము వచ్చే సంవత్సరం ఈ సంక్రాంతి పర్వదినాన్ని అతి వైభవంగా అనేకమంది మహిళలు ఈ రంగవల్లి కార్యక్రమములో పాల్గొనే విధంగా ఏర్పాటు చేసి మా సోదరీమణులందరికీ గుర్తుండే విదంగా బహుమతులు ప్రధానము చేస్తామని అన్నారు .ఇది మా గ్రామ మహిళలకు ఇచ్చే మొదటి పాలకమండలి చిరు కానుకగా భావించాలని అన్నారు .ఈ రంగవల్లి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం ఈ ఓ రవీందర్ గారిని ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు అందరూ హాజరైనారు .వీరే కాక గ్రామ పెద్దలు ,పిల్లలు, యువత అందరూ హాజరై ముగ్గులను చూసి ఆనందపడ్డారు. ముగ్గులు వేయడం పూర్తి అయిన తర్వాత ఉపాధ్యాయురాళ్లను ప్రధానోపాధ్యాయులు ,గ్రామ పెద్దలు ఒక కమిటీగా ఏర్పడి వేసినటువంటి ముగ్గులలో మొదటి ,రెండవ, మూడవ బహుమతులను ఎలాంటి పక్షపాతం లేకుండా ఎన్నిక చేశారు ప్రత్యేకంగా కన్సోలేషన్ ప్రైజ్ కూడా నాలుగవ బహుమతిగా ఎంపిక చేసి వారందరినీ ఆహ్వానించి బహుమతులను అందజేశారు. మరొక విషయం ఏమిటంటే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా బహుమతులు ఇవ్వడము అనేది ఒక ప్రత్యేకత. మొత్తం మీద ఈ సంక్రాంతి రంగవల్లి ఉత్సవము ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాలతో జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు యువతులు అందరూ పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేయూ హాకీ పురుషుల జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఈస్ట్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల హాకీ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈజట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.